


నవతెలంగాణ



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

ఆదివారం 16 ఏప్రిల్ 2023

రూర్బన్ పనుల పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో రూర్బన్ పథకం కింద నిర్మిస్తున్న పనులను శనివారం వరంగల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా పర్వతగిరి లో రెండు జీపీ కాంప్లెక్స్ నిర్మాణాలు, కొంకపాక, మాల్యా తండా లో మార్కెటింగ్ గోదాములు, అనంతారంలో ఓపెన్‌జిమ్, కొం కపాక లో వెటర్నరీ బిల్డింగ్, పర్వతగిరి పోలకమ్మ చెరువు సుందరీకరణ పనులుపరిశీలించారు. ఈకార్యక్రమంలోఅధికారులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ని కలిసిన చీఫ్‌విప్ దాస్యం





నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజక వర్గ పరిధిలోని చారిత్రాత్మక, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వ చీఫ్‌విప్, దాస్యం వినయ్ భాస్కర్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ని ఆయన కార్యాలయంలో శనివారం కలిశారు. జిల్లాలో పర్యాటక, సాంస్కృతిక, క్రీడా రంగాల పరంగా చేపట్టాల్సిన పనుల, వాటి పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18న హన్మకొండకు రానున్నట్లు, రాష్ట్ర అధికారులు, జిల్లా అధికారులతో చేపట్టాల్సిన పనులు, జరుగుతున్న పనులపై రాష్ట్ర,జిల్లాఉన్నతాధికారుల సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి, అధికారులు ఉన్నారు.

గెల్లును కలసిన చీఫ్‌విప్

తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ని కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ , కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ , రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.

తొలగించిన ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ఓటర్ జాబితా 2022-2023 మధ్య కాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ ఐడిఓసిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ జాబితా 2022-2023 మధ్య కాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలనపై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణినితో కలిసి, ఈఆర్వో, ఎఈఆర్వోలు, సంభందిత ఎన్నికల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకలెక్టర్ మాట్లాడుతూఓటర్ జాబితా 2022-23 మధ్యకాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనల మేరకు తిరిగి మరోసారి క్షేత్రస్థాయిలోఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సంభందిత ఎన్నికల అధికారులు పరిశీలించి, ఫోటో సిమిలర్ ఎంట్రీస్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఎంట్రీస్, క్షుణ్ణంగా పరిశీలించి, 15 రోజుల్లోగా పూర్తి స్థాయిలో రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఎలాంటి చర్యలు లేకుండా తొలగించబడిన ఓటర్ల జాబితాను తిరిగి మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ఓటర్లను తిరిగి ఫారం -6 ద్వారా దరఖాస్తులను స్వీకరించి, ఓటర్ జాబితా లో నమోదు చేయాలన్నారు. చనిపోయిన ఓటర్లను మరోసారి పరిశీలించి ఫారం-7లో వివరాలు పూర్తిస్థాయిలో రికార్డు చేసి, సమర్పించాలని ఆదేశించారు. బదిలీ ఓటర్లుగా తొలగించిన వారి జాబితాలో ఒకవేళ వారు ఇక్కడే నివాసం ఉన్నట్లయితే, మరోసారి ఫారం-6 ద్వారా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయాలని, ఈ పూర్తి ప్రక్రియను ఈఆర్వోలు, ఏఈఆర్‌ఓలు ప్రత్యేక శ్రద్ధవహించలన్నారు. జిల్లాలో బూతు స్థాయి అధికారులుగా నియమించిన వారి జాబితాను పరిశీలించి, ప్రభుత్వం నుండి జీతం పొందుతున్న వారిని మాత్రమే నియమించాలని, ఎవరైనా ఇతర ప్రైవేటు వ్యక్తులు ఉన్నట్లయితే వారిని తొలగించి ప్రభుత్వరంగ ఆధీనంలో పనిచేయు వ్యక్తులను మాత్రమే నియమించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వాసు చంద్ర, పరకాల ఆర్డీవో రాము, కలెక్టరేట్ ఎన్నికలసెక్షన్ సూపరింటెండెంట్ జ్యోతివరలక్ష్మి, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వేచ్ఛ ఈ-సేవా కేంద్రాల ఏర్పాటుకై దరఖాస్తులు ఆహ్వానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆన్లైన్ సర్వీసులను స్వేచ్ఛ ఈ - సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని స్వచ్ఛ ఈ-సేవ సీఈవో శ్రీధర్ తెలిపారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. స్వేచ్ఛ ఈ- సేవా కేంద్రాల నుండి ఆన్ లైన్ ద్వారా వివిధ రకాల బిల్లుల చెల్లింపులతో పాటు బస్సు, విమానాల టిక్కెట్లు బుకింగ్స్ , కొత్త పాన్‌కార్డులు, సవరణలు, అదే విధంగా వివిధ రకాల టెలికాం, పోస్ట్ పేయిడ్, ప్రీ పేయిడ్ రీచార్జులు అన్ని బ్యాంకుల డబ్బు విత్ డ్రాలు,ఆధార్ ఆధారిత పనులు, వినియోగదారులకు మైక్రో ఏటీఎం సేవలు, డేటాకార్డులు, ల్యాండ్ లైన్ బిల్లులు , డీటీహెచ్, బీమా , డిజిటల్ సిగ్నేచర్ , జీఎస్‌టీ రిజిస్ట్రేషన్, ఫాస్ట్‌ట్యాగ్ తదితర ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. నిరుద్యోగ యువతీయువకులు ఆన్ లైన్ సేవలు అందిస్తూ స్వయం ఉపాధి పొందవచ్చున్నారు. ఎస్సీ ,ఎస్టీ, ఓబీసీ , మైనార్టీలతో పాటు ఆర్థికంగా ఎనుకబడ్డ అభ్యర్థులు, వికలాంగులు, పదవీ విరమణ చేసిన వారు,మహిళలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.రిజిస్ట్రేషన్ ఫీజులో 33శాతం ప్రత్యేక రాయితీ ఇవ్వబడుతుందన్నారు. స్వచ్ఛ ఈ సేవ కేంద్రాలు దరఖాస్తు చేయాలనుకునేవారు ఆన్లైన్లో www.swacheseva.com ద్వారా అప్లై చేసుకోగలరని కోరారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

హైదరాబాదులోని పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతి చదివేందుకు దరఖాస్తులు చేసుకోవచ్చని వరంగల్ జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 విద్య సంవత్సరంలో చదివేందుకు అర్హత గల షెడ్యూల్ కులాల బాలబాలికల నుండి హైదరాబాదులోని పబ్లిక్ స్కూల్ రామంతపూర్‌లో మాత్రమే ఒక సీటు ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియం లో చదువుటకు దరఖాస్తులు కోరుతోంది. విద్యార్థి వయస్సు 01జనవరి 2017 నుండి31 డిసెంబర్, 2017 మధ్యన జన్మించిఉండాలి. తల్లిదండ్రుల సంవత్సరఆదాయం రూ. 1.50 లక్షలు గ్రామీణ ప్రాంతాలకు రూ.2 లక్షలు పట్టణ ప్రాంతాలకు మించి ఉండరాదన్నారు. పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రం సంబంధించిన తహశీల్దార్, మున్సిపాలిటీ నుండి పొందవలెను. ఆదాయం, కులం ధ్రువీకరణ పత్రం మీసేవ నుండి పొందవలెను. రేషన్‌కార్డ్, ఆధార్‌కార్డ్ జిరాక్స్‌లను జతపరచవలెను. జీరాక్స్ ప్రతులను గెజిటెడ్ అధికారిచే ధ్రువపరిచి జతపరచవలెను. హాస్టల్ వసతి లేదు. ఆసక్తి కలిగిన విద్యార్థినీ,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి.ఏదైనా సమాచారం కోసం 9704735235 నెంబర్ కు సంప్రదించాలనీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

ఉత్తర యుద్ధానికి బోయినపెల్లి మద్దతుగా సంతకం



నవతెలంగాణ-నర్సంపేట

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపెల్లి వినోద్‌కుమార్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో బోయినపెల్లిని ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి కలుసుకున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 2లక్షలమంది జాబ్ కార్డుదారులచే ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్‌తో చేపడుతున్న ఉత్తరయుద్ధం నిరసన కార్యక్రమంపై వివరించారు. ఈ సందర్భంగా బోయినిపెల్లి వినోద్ కుమార్ పోస్టుకార్డుపై సంతకం చేసి మద్దతు ప్రకటించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని సీఎం కేసీఆర్ నాలుగేండ్ల క్రితమే అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించినా ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. వ్యవసాయానికి అనుసధానం చేయడం వల్ల కూలీలకు పని దినాలు మెరుగపడడంతో పాటు కూలీలకు పెట్టుబడి భారం తగ్గుతుందని తెలిపారు.

నర్సంపేట నియోజవర్గంలో రైతులు, ఉపాధి కూలీలు ఉత్తర యుద్ధం ఉధృతంగా కొనసాగుతూ జాతీ యస్థాయిలో చర్చనీయశంగా మార్చడం అభినందనీయమన్నారు. కేంద్రం స్పందించేలా రాష్ట్రంలో మిగతా నియోజకవర్గాల్లోనూ ఉత్తర యుద్ధం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

పోషకాహార లోపం నివారణే ప్రభుత్వ లక్ష్యం

జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

గర్భిణీలో పోషకాహార లోపం నివారణ ప్రభుత్వ లక్ష్యమని పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు రాష్ట్రసర్కారు పెద్దపీట వేస్తుందని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు అన్నారు. శని వారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్టు అందజేశారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వసతులు కల్పిస్తూనే, తల్లీబిడ్డలకు కేసీఆర్ కిట్, అమ్మఒడిలాంటి పథకాలతో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సర్కారు దవాఖానల్లో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యమిస్తుండగా, ప్రభుత్వ వైద్యం పై ప్రజల్లో రోజురోజుకూ నమ్మకం పెరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో జిల్లాల్లో కాన్పుకోసం వచ్చే వారిలో రక్తహీనత, పౌష్టికాహారలోపాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఆయా చోట్ల గర్భిణులకు 'కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు' అందజేయాలని నిర్ణయించిందన్నారు.

స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యం ప్రజలకు చేరువైందని జిల్లా దవాఖానలు మొదలుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్‌సెంటర్ల వరకూ కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందిస్తున్నాయన్నారు. సర్కారు దవాఖానల్లో మెరుగైన వసతులు సమకూరడంతో పాటు సిబ్బంది నియామకం, రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంటున్నాయన్నారు.

ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నది. ఇందులో భాగంగా గర్భిణుల కోసం అమ్మఒడి, బిడ్డల సంరక్షణకు కేసీఆర్ కిట్లను అమలు చేస్తున్నదన్నారు. గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించడంతోపాటు మాతా, శిశు మరణాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను ప్రవేశపెట్టిందన్నారు. ప్రోటీన్లు,విటమిన్లు, ఖనిజ లవణాలతో కూడిన న్యూట్రిషన్ కిట్లను వైద్యశాఖ అధికారులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఒక్కో కిట్ లో అరకిలో నెయ్యి, కిలో ఖర్జూర పండ్లు, ఒక్కొక్కటి కిలోచొప్పున రెండు హార్లిక్స్ బాటిల్స్, ఇతర పోషకపదార్థాలు ఉంటాయన్నారు. పీహెచ్‌సీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వీటిని పంపిణీ చేస్తున్నారని కావున గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి రోహిణి, సిహెచ్‌ఓ రాజయ్య, సూపర్‌వైజర్లు, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చట్టపరమైన చర్య తీసుకోవాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రైతుసం ఘం భవనమును ఆక్రమిం చుకొని ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్న మోర్తాల చందర్‌రావుపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని శనివారం వరంగల్ జిల్లా క లెక్టర్‌కి తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లానాయకుల అధ్వర్యంలో కలిసి విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని అబ్బని కుంట ప్రాంతంలో తెలం గాణ రైతు సంఘం పేరుతో ఉమ్మడిగా భవన నిర్మాణం చేపట్టినమని అన్నారు. ఈ భవనంను దీని వెనుక ఉన్న ఖాళీ స్థలమును చందర్ రావు ఆక్రమంగా స్వాధీ నం చేసుకొని తన అల్లుడైన పెండ్లి లింగంమూర్తి పేరున తప్పుడు పద్ధతి లో రిజి స్ట్రేషన్ చేయించగా దీనిని రద్దు చేయాలని రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో రిజిస్ట్రేషన్ రద్దు చేసారు. రైతు భవనంలో చందర్‌రావు తన అల్లుని కుటుంబాన్ని ఉంచి రైతు సంఘాల నాయకులను భవనంలోకి రానీయకుండా ఘర్షణలు పడితే ఇతనిపై మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కే సు నమోదైనట్లు తెలిపారు. రైతుల సమావేశాల కోసం నిర్మించుకున్న రైతు భవనంను తన స్వంత ఆస్తిగా భావించి కుటుంబంతో వుంటు అక్కడికి వచ్చిన రైతులను భ యాందోళనలకు గురి చేస్తున్నాడన్నారు..

చట్ట వ్యతిరేక పద్ధతులలో సంఘం భవనాన్ని తన కుటుంబ సభ్యుల పేరున రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్న చందర్‌రావుపై చర్యలు తీసుకోవాలని సంఘం కార్యక్రమాలకు ఉపయోగించుకొనుటకు అతని కూతురుకు టుంబాన్ని ఖాళీ చేయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్, ప్రధాన కార్యద ర్శి ఓదెల రాజయ్య, ఉపాధ్యక్షులు హంసల్‌రెడ్డి, కోశాధికారి సిరుల రవీందర్, జిల్లా కమిటి సభ్యులు జెండా అంబయ్య జంగా జనార్ధన్‌రెడ్డి, డి దామోదర్ రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బొల్లు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ వేగవంతం కావాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో రెండవ విడత గొర్రెల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం అమలు కు విధి విధానాలపై అధికారులకు కలెక్టర్ అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటివిడతలో 10,189 మందికి గొర్రెల యూనిట్లు అందజేశామని, రెండవ విడతలో పంపిణీకై 12,764 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల దరఖాస్తు ల పరిశీలన కోసం 13 మండలాలకు టీంలను అలాగే జిల్లా స్థాయిలో గ్రౌండింగ్ కోసం 12 టీంలు, 1 రిజర్వుడు టీంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గొర్రె ల యూనిట్ పంపిణీ లబ్ధిదారులకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీ, ఆధార్‌కార్డ్ జిరాక్స్‌కాపీ, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ మొదలైన పత్రాలను మండల స్థాయి కమిటీ సభ్యులుత్వరగా ఈ-లాబ్ లో అప్లోడ్ చేయాలన్నారు.ఏ లెవల్‌లో జరగాల్సిన పనులు అందుకు సంబంధించిన సమయంలోపు తప్పకుండ జరగాలన్నారు. లబ్దిదారుని వాటా క్రింద రూ.4 3,750 లను వాళ్ళ వర్చువల్ అ ఖాతాలో జమచేయాలని కలెక్టర్ తెలిపారు. గొర్రెల పంపిణీ యూనిట్ల లబ్ధిదా రులకు కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచలన్నారు.రెండవ విడత గొర్రెల పంపి ణీ కోసం ఎంపికైన లబ్దిదారులలో మరణించిన వారిస్థానంలో వారి నామినీలకు యూనిట్ అందిం చడం జరుగుతుందని, చనిపోయిన లబ్దిదారుల మరణ ధృవీకరణ పత్రం, నామినీ ధవీకరణ పత్రం, నామినీ ఆధార్‌కార్డ్, నామినీ కుల ధృవీకరణ పత్రంలను, నామినీ బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను సదరు నామినిలు సంబంధిత పశు వైద్యాధికారికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీ వాత్స, జిల్లా పశు సంవర్ధకశాఖ జేడీ బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు విధిగా పాటించాలి

నవ తెలంగాణ-ఖానాపురం

మండలంలోని వైన్‌షాపుల యజమానులు లైసెన్సులలో పేర్కొన్న నిబంధనలు కఠినంగా పాటించాలని నర్సంపేట అబ్కారి సిఐ రాజసమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని శంకర్ వైన్స్, వీరభద్ర వైన్స్ షాపులలో తనిఖీ నిర్వహించి అనుమానంగా ఉన్న బీరు సీసాలను రసాయన పరీక్షల నిమిత్తం శాంపిల్స్ తీసుకొని వరంగల్‌లోని కెమికల్ ల్యాబ్ పంపించారు. అనంతరం మండల పరిధిలోని కొడ్తిమాట్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు.గూగులోతు నరేష్ నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఐదు లీటర్ల నాటు సారాను,180 కిలోల బెల్లం, 40 కిలోల పట్టికను స్వాధీనం చేసుకొని, నాటుసారాను అక్రమంగా తరలిస్తున్న గూగులోతు నరేష్, లావుడియా కాంతమ్మ, నాజీతండాకు చెందిన ధరావత్ తిరుపతి లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాటు సారా అమ్మకాలు జరిపిన, కొనుగోలు చేసిన, గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు బెల్లం, పట్టిక రవాణా చేసిన, నిలువ చేసిన, విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్కారి ఎస్సై రాజేశ్వరి,హెడ్ కానిస్టేబుల్స్ లింగేశ్వర్, సదానందం కానిస్టేబుల్స్ వాజిద్, స్వర్ణలత పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, జార్జిరెడ్డిలకు కొవ్వొత్తుల నివాళి



నవతెలంగాణ-మట్టెవాడ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి, పి డి ఎస్ యు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ జార్జి రెడ్డి 51 వ వర్ధంతి లను శుక్రవారం రాత్రి పిడిఎస్ యు పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్‌లోని పడమరకోట చమన్ సెంటర్లో కొవ్వొత్తులతో ర్యాలీని ఘనంగా ని ర్వహించారు. ముందుగా ఖిలా వరంగల్ మెట్టు దర్వాజ నుండి కొవ్వొత్తులతో ప్రారంభమైన ర్యాలీ డప్పు చప్పుళ్ళతో చమన్‌సెంటర్ వరకు జరిగిన ఈ ర్యాలీలో పాల్గొన్ననాయకులు,కార్యకర్తలు బాబాసాహెబ్ అంబేద్కర్, జార్జిరెడ్డికి జోహార్లు, రాజ్యాంగ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుందాం, హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం అని నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా దళితులపై ఆదివాసీలపై మైనారిటీలపై జరుగుతున్న హిందూ మతోన్మాద దాడులను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమును మార్చేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని దీనివల్ల దళితులు ఆదివాసులు ఇతర బలహీన వర్గాలు వారి హక్కులను కోల్పోవాల్సి వస్తుందని తెలుపుతూ మోడీ ప్రభుత్వచర్యలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా ఉద్యమించాలని వారు అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార ఇండియన్ ఐన్‌స్టీన్‌గా ప్రసిద్ధి పొందిన కామ్రేడ్ జార్జిరెడ్డి ఓయు క్యాంపస్‌లో ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ గుండాల దౌర్జన్యాలను ఎదిరించి నిలబడ్డందున 1972 ఏప్రిల్ 14న గూండాలు హత్య చేశారని వారు తెలిపారు. కామ్రేడ్ జార్జి అమరత్వం చెందడమే గాక దేశవిద్యార్థి ఉద్యమాల్లోవిప్లవ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడానికి ప్రేరణగా నిలిచాడని వారు పేర్కొన్నారు. నేడు పెరుగుతున్న హిందూ ఫాసిజంకు వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ఉద్యమాలు నిర్వహించాల్సిన బాధ్యతమనందరి పైన ఉందని వారుగుర్తుచేశారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ కు కామ్రేడ్ జార్జి రెడ్డికి అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు పూర్వ నాయకులు నళిగంటి చంద్రమౌళి,బండి కోటేశ్వరరావు, తీగల జీవన్, బెల్లంకొండరమేష్, రాచర్లబాలరాజు, సంగోజు రవి, గంగుల దయాకర్, బొడ్డు కుమార్ , స్వామి, గుర్రాల వెంకటేశ్వర్లు, మైదం సంజీవ, భైరబోయిన ఐలయ్య, మైదంపాణి, గంద్రాతి హరిబాబు, ఇనుముల కృష్ణ మోహన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ గడువు పెంపు

జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాచర్ల శారద



నవతెలంగాణ-వరంగల్

మిషన్ వాత్సల్య స్పాన్సర్ షిప్ పథకానికి సంబంధించిన దరఖాస్తులు ఈనెల 30 లోగా తుది గడువు అని డిడబ్ల్యు లఓ మాచర్ల శారద శనివారం తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ కార్యాల యంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి మాచర్ల శారద మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో 18 ఏళ్ల లోపు బాల బాలికలు తండ్రిని కోల్పోయిన వారందరూ, వితం తువులు విడాకు లు తీసుకున్న వారి పిల్లలు కుటుంబం వదిలి వేసిన పిల్లలు ప్రాణాంతకర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు, తల్లిదండ్రుల పిల్లలు ఆర్థికంగా శారీరకంగా పెంచలేని నిస్సహాయులు అర్హత పొందుతారన్నారు. ఈ పథకం కేంద్ర, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒక కుటుంబంలో ఇద్దరూ పిల్లల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ ఆదాయం రూ.72 వేలు, పట్టణ ప్రాంతంలోరూ. 96 వేల ఆదాయం కలిగి ఉన్నవారు అర్హత పొందుతార న్నారు.

అర్హత పొందిన పిల్లలకు ప్రతి నెల రూ.4వేల చొప్పున ఆర్థిక సహాయం ప్రభుత్వం అందచేస్తుందన్నారు. అర్హత కలిగిన వారంద రి వివరాలు క్షేత్రస్థాయిలో అంగన్వాడి కార్యకర్తలు గుర్తించాలన్నారు. స్పాన్సర్‌షిప్ దరఖాస్తుకు జతపరచవలసినవి మీ ఇంటికి అనాథలు, పాక్షిక అనాథలు అయినట్లయితే మరణించిన తల్లిదండ్రుల మరణ, ధ్రువీకరణ పత్రాలు, బాలల స్టడీ సర్టిఫికెట్స్, కులము, నివాస ధ్రువీకరణ పత్రాలు, బాలల వ్యక్తిగత బ్యాంకు ఖాతా, తల్లీ లేదా తండ్రి లేదా సంరక్షకులతో జాయింట్ అకౌంట్, బాలల ఆధార్ కార్డు, తల్లి, తండ్రి, సంరక్షకుల ఆధార్ కార్డు, తల్లి, సంరక్షకులతో కూడిన తెల్ల రేషన్‌కార్డు, బాలుడు, బాలిక పాస్ ఫోటో అందజేయాలన్నారు.ఈకార్యక్రమంలో సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

నల్ల బెల్లం వ్యాపారిపై పిడి యాక్ట్ నమోదు



నవతెలంగాణ-రాయపర్తి

గుడుంబా తయారీ ముడి సరుకులైన నల్లబెల్లం, పట్టిక అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తిపై పిడియాక్ట్ కేసు నమోదు చేసి సెంట్రల్ జైలుకు తరలించినట్లు వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ పవర్ కుమార్ తెలిపారు. శనివారం సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం రాయపర్తి మండలం గోప్యతండాకు చెందిన భూక్య వీరన్న గతంలో వరంగల్, మహబూబాద్, నల్గొండ జిల్లాలో ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారి ముడి సరుకులు విక్రయిస్తుండగా పలు కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ తీరు మార్చుకోకుండా అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తుండడంతో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు పీడీయాక్ట్ కేసునమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు వివరించారు. దాంతోపాటు మండలంలో గుడుంబా వ్యాపారం చేస్తున్న పలువురు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలను హరించే గుడుంబాను ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని పేర్కొన్నారు. గుడుంబా తయారి చే సిన విక్రయించిన చట్టపరమైనచర్యలు తీసుకోవడంజరుగుతుందని స్పష్టం చేశారు.

సేంద్రియ వర్మీ కంపోస్ట్ ఎరువులు వాడాలి



నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని గూడూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం విద్యార్థులు గ్రామంలోని క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానకోణంలో విద్యార్థులు రైతు లతో ముచ్చటిస్తూ వరి పైరు వచ్చే రోగాలను అంతేకాకుండా మొక్కజొన్న చేనుకు వచ్చే రోగాలను రైతులకు వివరించారు. కెమికల్స్ ఎక్కువధరలు ఉండడం వలన కెమికల్ మందులను వాడకుండా సేంద్రి య, వర్మీ కంపోస్ట్ ఎరువులు వాడటం వలన పంట దిగుబడి ఎక్కువ వస్తుందని ఎక్కువ లాభాలు పొందుతారని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు సౌమ్య, సంధ్యారాణి, ఎం సౌమ్య సుప్రియ, సౌమ్య, వర్షిని రైతులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను బర్తరఫ్ చేసే వరకు పోరాడతాం

పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాల్సిందే

నష్టపోయిన నిరుద్యోగులందరికీ రూ.లక్ష పరిహారం ఇవ్వాలి

నిరుద్యోగ మార్చ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఓరుగల్లు నిరుద్యోగ మార్చ్ సాక్షిగా మాట ఇస్తున్నా. బీజేపీఅధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీపై తొలి సంతకం చేయిస్తాం. ఎవరు ముఖ్యమంత్రి అయినా సరే ఆయాఉద్యోగాల నియామకాలను పూర్తి చేయిస్తాం అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీతో 30లక్షలమంది నిరుద్యోగుల కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఇం దుకు కారకులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ కుటుంబాన్ని, బీఆర్ఎస్ నేతలను కాపాడుకునేందుకే పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించడం లేదని మండిపడ్డారు. సిట్ విచారణపై తమకు నమ్మకం లేదని తేల్చిచెప్పారు. లీకేజీ కేసులో కేసీఆర్ కొడుకును బర్తరఫ్ చేసేదాకా పోరాటాన్ని ఆపేది లేదని ప్రకటించారు. శనివారం సాయంత్రం ఓ రుగల్లులో వేలాదిమందితో బండిసంజయ్ నిరుద్యోగ మార్చ్ నిర్వహించారు. కాకతీయ యూనివర్శిటీ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన మార్చ్‌లో వేలాది మంది నిరుద్యోగులు, కార్యకర్తలు హాజరయ్యారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, గరికిపాటి మోహన్ రావు, మాజీ ఎంపీలు చాడ సురేష్‌రెడ్డి, రమేశ్‌రాథోడ్ సహా పలువురు రాష్ట్ర నేతలు, మాజీ ఎమ్మెల్యేలు ఈ నిరుద్యోగ మార్చ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ఓరుగల్లు నిజంగా పోరుగల్లే. పోరాటాలకు పుట్టినిల్లే. ఆనాడు భరతమాత సంకెళ్ల తెంచేందుకు సాగించిన క్విట్‌ఇండియా, ఖిలాఫత్ ఉద్యమాలకు ఊపిరిలూదిన ఖిల్లాఇది. నిజాం నవాబును కూల్చే వరకు మడమ తిప్పని పోరును కొనసాగించిన జిల్లా ఇది.తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూడిన జిల్లా. నేటి పాలకులు అడుగడుగునా అవమానించినా భరిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసమే తన సర్వస్వం ధారపోసిన మన జయశంకర్ సార్ పుట్టిన జిల్లా ఇది... జనసంఘ్ నుండి భారతీయజనతాపార్టీ దాకా అవతరించిన పార్టీని ఆదరిస్తూ కాషాయ జెండాకు అడుగడుగునా అండగా ఉన్న జిల్లా ఇది... ఇయాళ కేసీఆర్ కుటుంబ-అవినీతి-నియామక పాలనకు వ్యతిరేకంగా లాఠీదెబ్బలు తింటోంది ఓరుగల్లు వీరులే. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న నన్ను పోలీసులు అరెస్ట్ చేసిన ఓరుగల్లు గడ్డపైనే నిరుద్యోగ మార్చ్‌ప్రారంభించిన. టీఎస్పీఎస్సీ పేపర్‌లీకేజీ విషయంలో 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు నాశనమయ్యాయి. కనీసం కేసీఆర్ స్పందించలేదు. పైగా విచారణ జరిపించాలని కోరితే ఇదే గడ్డపై నన్ను అరెస్ట్ చేశారు.

అందుకే ఇదే గడ్డపై వేలాది మందితో నిరుద్యోగ మార్చ్ నిర్వహించి బీజేపీ సత్తా చాటినం ఈ కార్యక్రమంలో జనతా పార్టీ కార్యకర్తలు నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయులు, అధ్యాపకులతో

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖాముఖి



నవతెలంగాణ- హన్మకొండ

వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నేడు ఉపాధ్యాయులు,అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్, జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఎం. సదాశివరెడ్డి, పెండెం రాజులు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు సుబేదారి లోని యూనివర్సిటీ లా కళాశాలలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఉపాధ్యాయులు, అధ్యాపకులు అధిక సంఖ్యలో హాజరై విద్యారంగ ,ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో జరిగే చర్చలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై చర్చ ఉంటుందని తెలిపారు.

మంత్రికి అంబేద్కర్ విగ్రహం బహుకరించిన పుట్ట



నవతెలంగాణ-పలిమెల

హైదరాబాద్ నడిబొడ్డున ఆకాశమే హద్దుగా భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణలో కీలక పాత్ర పోషించి సక్సెస్ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతితో కలిసి అందజేశారు. హైదరాబాద్‌లోని మినిష్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తపాలా శాఖ సేవలపై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలో శనివారం జరిగే వారాంతపు సంతలో పోస్టల్ సిబ్బంది కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా మహిళా అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్లపై విస్తత ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, త్రై బజారులో పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరకాల సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరిండెంట్ పోస్ట్ ఆఫీస్ రామ్మూర్తి మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళల కోసం రూపొందించిన ఈ పథకంలో చేరడానికి కనీస డిపాజిట్ 1000 రూపాయలు, గరిష్ఠంగా రెండు లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చని సూచించారు. రెండేళ్ల కాల వ్యవధికి 7.5శాతంవడ్డీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ వినయ్‌కుమార్, మెయిల్ సర్వర్, బీపీఎం, ఎబిపిఎం, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రత్యేక ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-శాయంపేట

మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిలుస్తుందని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని మజీనా మసీదులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు నియమ నిష్టాలతో ఉపవాసాలు ఉంటారని తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలు సత్యనారాయణ రావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, మారపల్లి రవీందర్, ఎండి రఫీ, మార్కండేయ, ముస్లిం సోదరులు అంకుషావలి, సర్వర్, రాజ మహమ్మద్, నసిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కీర్తి గీతం ఆడియో ఆవిష్కరణ



నవతెలంగాణ-శాయంపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు వర్ధమాన గేయ రచయిత మగ్గంసుమన్ రచించిన అంబేద్కర్ కీర్తి గీతం ఆడియో వీడియో ఆవిష్కరణ ఎల్‌ఐసి రిటైర్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కాలేశ్వరం నర్సింగరావు చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రేణిగుంట సదయ్య, ఎమ్మార్పీఎస్ పోలీస్ బ్యూరో సభ్యులు పాముల సుబ్బయ్య, సిపిఐ నాయకులు అరకిల్ల దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్, ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్, జిల్లా నాయకులు నాలుక ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-వేలేరు

ఆంజనేయ స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నని రఘునాయకుల ప్రమోద్‌రెడ్డి అన్నారు. శనివారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వాములకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఆంజనేయ స్వామి దయ ఎల్లప్పుడూ గ్రామస్తులపై ఉండాలని వేడుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేయాలి

జై భారత్ సత్యాగ్రహ సభలో పాల్గొన్న పద్మ



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కషి చేయాలి అని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ కోరారు. మంచిర్యాలలో జరిగిన జై భారత్ సత్యాగ్రహ సభలో పద్మ పాల్గొన్నారు. ఈ క్రమంలో అఖిలభారత అధ్యక్షులు మల్లికార్జున కార్గే, తెలంగాణ ఇంచార్జ్ మానిక్ రావు ఠాక్రే,రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, భట్టి విక్రమార్క తదితర కాంగ్రెస్ నేతలను కలిశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కషి చేయాలి అని ఆమె వారిని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న సమస్యల్నికార్యకర్తల బాధలను ఉద్దేశించి వారి దృష్టికి తీసుకువెళ్లి నట్లు చెప్పారు.అనంతరం పద్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు.

కోశంపేట్ శ్రీనివాస్‌కు అభినందనలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ,వరంగల్ మహానగర పాలక సంస్థ వడ్డేపెల్లికి కి చెందిన కోశంపేట్ శ్రీనివాస్ జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి హైదరాబాద్ జోన్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. శనివారం హనుమకొండలో స్నేహితులు శ్రీని వాసును శాలువాతో సన్మానించి, పూల బోకే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కుచట్టము వజ్రఆయుధంలాంటిదని తెలిపారు. పదవికి శ్రీనివాస్ వన్నె తీసుకురావాలని కోరారు. చట్టంపై అవగాహన కల్పించేం దుకు ప్రజల్లో విస్తతంగా తీసుకెళ్లాళ్ళని చెప్పరు. రాబోయే కాలంలో శ్రీనివాస్ మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల సతీష్ రెడ్డి, వక్కల సతీష్, ప్రతాపగిరి వెంకటరమణ, మండల రాజేందర్ రెడ్డి, సుంకర ప్రకాశ్ రెడ్డి, చిలువేరు సురేందర్ లు పాల్గొన్నారు.

టేకుమట్లలో వాహనాల తనిఖీ



టేకుమట్ల : మండల కేంద్రంలో శనివారం ఎస్సై చల్లరాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ లైసెన్సులు, వాహనం కాగితాలు సక్రమంగా ఉండాలని, లేని వాహ నాలకు జరిమానాలు విధించినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఊరూరా..ఉత్తరాల యుద్ధం



నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయనికి అనుసంధానం చేయాలనే డిమాండ్ జోరందుకుంది. ఊరూరా ఉత్తర యుద్ధం నిరసన కార్యక్రమంలో కూలీలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపుకు కూలీలు, రైతుల నుంచి అనూహ్యంగా స్పందిస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 100 గ్రామాలకు పైగా ఉత్తర యుద్ధం సాగింది. ఒక్కో గ్రామంలో 450 మంది నుంచి 900 వరకు పెద్ద గ్రామంలో 1450 మంది ఈజీఎస్ జాబ్ కార్డుదారులు పోస్టులు చేస్తూ ఉత్తర యుద్ధం నిరసనలో పాలుపంచుకుంటున్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు దొరకడానికి వ్యవసాయానికి అనుసంధానం చేయడమే ఏకైక మార్గమనే అభిప్రాయంపై గ్రామాల్లో సర్వత్రా చర్చ సాగుతుంది. యేడాది మొత్తంగా పనిదినాలు దొరకడంతో పాటు కూలీలకు సరైన కూలి వేతనం గిట్టుబాటు అవుతుందనే అభిప్రాయం వ్యక్తమౌతుంది. ఇప్పటి వరకు ఉపాధి పనిపై రూ.257కుగానూ రోజకు రూ.100కు వేతనం మించడం లేదని కూలీలు వాపోతున్నారు. కనీస వేతన చట్ట ప్రకారం రోజుకు రూ.480 చెల్లించాలని ఉపాధి కూలీలుడిమాండ్ చేస్తున్నారు. ఈజీఎస్‌కు అనుసంధానం చేయడం వల్ల రైతులకు పంటపై కూలీల ఖర్చుతగ్గుతూ పెట్టుబడి భారంనుంచి ఊరట కలుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉత్తర యుద్ధానికి ప్రతి ఊరిలో పోస్టుకార్డు చేతపట్టుకొని బారులు తీరుతుండడమే ఈ అనూహ్య స్పందనకు నిదర్శనమని చెప్పొచ్చు.

ఇటుకాలపెల్లి గ్రామంలో..

మండలంలోని ఇటుకాలపెల్లి గ్రామంలో ఉత్తర యుద్ధం కార్యక్రమం నిర్వహించారు. రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో బారులు తీరుతూ పోసు కార్డులు చేతపట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీ భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రాజుపేట గ్రామంలో ఉత్తర యుద్ధం..

మండలంలోని రాజుపేట గ్రామంలో శనివారం ఉత్తర యుద్ధం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, సర్పంచ్ భానోతు దస్రు, ఎంపీటీసీ బాధవత్తు వీరన్న తదితర కూలీలు, రైతులు పాల్గొన్నారు.ముత్తోజీపేట గ్రామంలో ఉత్తర యుద్ధంలో జాబ్ కార్డుకూలీలు, రైతులుపెద్దసంఖ్యలో పాలు పంచుకున్నారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, సర్పంచ్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి





నవతెలంగాణ-మల్హర్‌రావు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజ్ చేయాలని మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శనివారం మండల ఎంపిడిఓ నరసింహమూర్తికి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల ప్రొఫెషన్ పీరియడ్ ఈనెల 11న ముగిసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రొబిషన్ కాలం పూర్తయి నట్టు గాని మా ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ చేస్తామన్నట్టుగాని ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో రాష్ట్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్న 9500 కుటుంబాలు రోడ్డున పడేపరిస్థితి వస్తుందని భయాందోళనకు గుర వుతున్నారన్నారు. 15 రోజుల గడువు ముగిసిన వెం టనే మేమందరం సమ్మెకైన సిద్ధంగా ఉంటామని తెలియజేస్తూ ఎంపిడిఓకు ముందుస్తుగా వినతిపత్రం అందించారు. ప్రభుత్వానికి, ప్రభుత్వ విధానాలకు జెపీఎస్‌లు వ్యతిరేకం కాదని ప్రజల సేవకు ఎల్లవేళలా మేము ఉంటామని తమరికి హా మీ ఇస్తూ తమను వెంటనే రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఖానాపురం : రాష్ట్రంలోని పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ వెంటనే పర్మినెంట్ చేయాలని మండల జూనియర్ పంచాయతీ సంఘ ఉపాధ్యక్షుడు భూక్య సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు సంవత్సరాల ప్రొబేషన్ పిరియడ్ పూర్తికాగానే ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పి నాలుగు సంవత్సరాలకు పొడిగించిందని, ప్రస్తుతం నాలుగు సంవత్సరాల వ్యవధి కూడా పూర్తిగా అవడంతో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలు గుర్తించి వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని అన్నారు.

రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సమ్మె నోటీసు అందించామని, ఏప్రిల్ 28వ తారీకు వరకు ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పట్ల స్పందన లేకపోతే 28వ తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఆఫీస్ సభార్డినేట్స్ సుజాత, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనులను కాపాడుకుంటున్న నేత పుట్ట



నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని నియోజకవర్గం లో పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో బహుజనవాదం బలపడుతున్న సందర్భంలో నిన్న అంబట్ పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రీతం పుట్ట మధుకర్ పైన చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. శనివారం మహాదేవపూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలోటిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మంథని నియోజకవర్గం ఇంచార్జ్ భూపెల్లి రాజు, ఎస్‌సిసెల్ మండల అధ్యక్షులు వేమునురి జక్కయ్యలు మాట్లాడుతూ చరిత్ర తెలుసుకో ప్రీతం నువ్వు రాష్ట్ర నాయకుడివా, గల్లి నాయకుడివా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన సమయంలో కొమరం భీమ్ విగ్రహాన్ని పోలీస్ స్టేషన్లో పెట్టించిన ఘనత మీ నాయకుడు శ్రీధర్ బాబుదని, నియోజక వర్గం మొత్తం మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న చరిత్ర బహుజన బిడ్డ పుట్ట మధుకర్‌దని చరిత్ర తెలుసుకోవాలని హితవుపలికారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మెరుగు లక్ష్మణ్ , మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, మెరుగు శేఖర్, దికొండ మల్లేష్, చిలుక రమేష్, నల్లభుగ ధర్మయ్య తలరి గట్టయ్య, చనినరపు చంద్, చింతకుంట్ల సతీష్, మోతే సమ్మయ్య, అయిల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కు సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

ఇటీవల తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై ఈరోజు పదవి బాధ్యతలు తీసుకుంటున్న శుభ సందర్భంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్.

నగారి ప్రీతంకు సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని అంబాట్ పల్లి గ్రామ సర్పంచ్ విలాస్ రావు గారి ఆధ్వర్యంలో జరిగిన మహనీయులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ .అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పా ల్గొన్న మాన ప్రాంత అభివద్ధి ప్రదాత మాజీమంత్రివర్యులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు గారితో పాటు మన ప్రాంతానికి విచ్చేసిన ఎస్ సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు నగారిగారి ప్రితంని శాలువతో సన్మానించిన మహాదేవపూర్ మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత కాంగ్రెస్ భూపాలపల్లి జిల్లా చెర్మాన్ దండు రమేష్ గ,ఎంపీటీసీ మంచినీళ్ళ దుర్గయ్య ,యూత్ నాయకులు ఫారిద్ ఉన్నారు.

పెద్దంపేటలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలోశనివారం ఉచిత హెల్త్ క్యాంపుఅంబటి పెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు అవసరం ఉన్నవారికి పరీక్ష నిర్వహించిఆధ్వర్యంలో నిర్వహించారుఉచిత మందులు సరఫరా చేశారు రక్తం పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మసూద్ ఖలీహెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణసర్పంచి సత్యసాగర్ కార్యదర్శి సజన్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



బాలల రక్షణ కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీలో బాలల రక్షణ కమిటీ, బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు లోడి సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్ వీరబాబు తెలిపారు. శనివారం ఆర్అండ్ఆర్ కాలనీలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుమారస్వామి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లల విద్యఅభివద్ధి గురించి కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే జరిగే నష్టం గూర్చి గ్రామస్తులకు కమిటీ సభ్యులు వివరించాలని, బాల్య వివాహాలను పూర్తిగా నివారించాలని సూచించారు.

కమిటీల సభ్యులు ప్రతినెల ఒకరోజు సమావేశమై బాలల రక్షణ, సంరక్షణ విషయాలపై కులంకషంగా చర్చించుకోవాలని కోరారు. మరికొద్ది రోజుల్లో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కమిటీలు వేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో చైల్డ్ లైన్ మండల ఇంచార్జ్ మమత, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

గోపనపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి లో శనివారం మాధవ ఆస్పటల్ శంభునిపేట వరంగల్ డాక్టర్. రాజగోపాల్ ఆకారపు ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తదుపరి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజా మహేష్, ఎంపీటీసీ సూర రమేష్, ఉప సర్పంచ్ సూర అశోక్,దూడల మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం బాలరాజు, పంచాయితీ కార్యదర్శి సదానందం, వార్డు సభ్యులు, ఆశా వర్కర్స్ సూర మంజుల, జన్ను నవ్య, కారోబార్ కారింగుల రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి టీడీపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాకలో శనివారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జి చాడ మరియ సురేఖ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి టిడిపి కార్యక్రమం జోరుగా సాగింది, ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మరియ సురేఖ మాట్లాడారు. టిడిపి హయాంలో జరిగిన పలు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షులు మాధాసి సమ్మయ్య, స్థానిక నాయకులు రాజు, పూలమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌కు సన్మానం

నవతెలంగాణ-నడికూడ

పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి నడికూడ మండలంలో సూపర్వైజర్ గా 14 నెలలు విధులు నిర్వహించి, డిప్యూటేషన్ పై హన్మకొండ ప్రాజెక్టుకు బదిలీపై వెళ్లిన గ్రేడ్ వన్ సూపర్వైజర్ డి.కవితను సిడిపిఓ బి భాగ్యలక్ష్మి, నడి కూడ సెక్టార్స్ అంగన్వాడి టీచర్లు ఘనంగా సన్మానించారు. శనివారం ఇప్పలపల్లి అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటుచేసిన వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని తాను ఎక్కడ పని చేసినా బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో, పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఓఆర్డబ్ల్యు పి.విజయ్‌కుమార్, అంగన్వాడీటీచర్లు అనిత, శశిరేఖ, అనిత, సంపూర్ణ, సంధ్య, సరిత, కామరూన్, కల్పన, కళావతి, రజిని, కుమారి, సరూప, శ్రీలత, రజిత, రజిత, వనమాల, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి



నవతెలంగాణా-మట్టెవాడ

అంబేద్కర్ ఆశయాల సాధనకు అనుగుణంగా పాటుపడు తూ రాష్ట్రస్థాయిలో ఎంపిక కాబ డిన అభ్యర్థులు సంఘం బలోపే తానికి కృషి చేయాలని చాత్తాద శ్రీవైష్ణవ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు రామానుజన్ జగదీశ్వర్ అన్నారు. గోవిం దరాజుల గుట్ట ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో అం బేద్కర్ జయంతి ఉత్సవాలతో పాటు రాష్ట్రస్థాయిలో చాత్తాద శ్రీ వైష్ణవసంఘము వరంగల్ జిల్లా నుండి ఎంపిక ఎంపిక అయినా బాధ్యులకు సన్మాన కార్యక్రమన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ ,విక్టర్ 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ క్రీడల పద్మ జనార్దన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు చింతాకుల సునీ ల్, నూతన కమిటీ సభ్యులు ఎస్వీ నర్సింహస్వామి తిరునగరి రవికుమార్ హరిపురం రవీంద్రనాథ్ తాడూరి వెంకటేశ్వర స్వామి దాస్యం వెంకటకష్ణ నేరేడు కొమ్మ హరిత జ్యోతి , దాస్యం రంగనాథ స్వామి, పి వి జి కష్ణ ,అనిల్, దాస్యం శ్రీనివాస్, దాస్యం రవి, శేషగిరి స్వామి, నవీన్, మాజీ సర్పంచ్ పోశాల సదానందం, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బంధాలను బలపరిచే చిత్రం బలగం : జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట

కుటుంబ సభ్యుల బంధాలను, బాంధవ్యాలను బలపరిచే చిత్రం బలగం అని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని గాంధీ చౌక్ లో శాయంపేట గ్రామస్తుల కోసం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రాత్రి బలగం చిత్ర ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యనారాయణ రావు పాల్గొని చిత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవనశైలిని, సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా చిత్ర దర్శకుడు వేణు చిత్రాన్ని చిత్రీకరించాడని అన్నారు. ప్రస్తుత సమాజంలో బంధాలు, బంధుత్వాలు దూరమయ్యాయని అన్నారు. కుటుంబ సభ్యుల మధ్య బంధాలను బడుగు బలహీన వర్గాల ప్రజలకు తెలియజేయడానికి బలగం చిత్ర ప్రదర్శన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, మారేపల్లి రవీందర్, ఎండి రఫీ, మార్కండేయ, కృష్ణమూర్తి, భాస్కర్, రవిపాల్, కటయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 16న ఆదివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో, హనుమకొండ లోని ప్రముఖ హాస్పిటల్స్ కూరపాటి హాస్పిటల్స్, శరత్ మాక్స్ ఐ కేర్ , ట్రైమ్స్ హాస్పిటల్ , డాక్టర్ అప్సర డెంటల్ హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు క్యాంప్ నిర్వాహకులు జర్నలిస్ట్ గూడెం శ్యామ్ తెలిపారు.తమ జీవితాంతం అంబేద్కర్ భావజాల వ్యాప్తి కోసం కషి చేసిన బొమ్మల కట్టయ్య, కర్రె నారాయణ జ్ఞాపకార్థం ఈ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.క్యాంపు ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రధాన నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులను ఆహ్వానించినట్టు ఆయన తెలిపారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రజలు హెల్త్ క్యాంపులో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా అయ్యప్ప విషు పూజ



నవతెలంగాణ- కోల్‌బెల్ట్


ఏప్రిల్ 15 అయ్యప్ప పుట్టినరోజు (విషు మహోత్సవాన్ని) పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చతుర్రుప అయ్యప్ప ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కొదురుపాక కష్ణమాచారి ఆధ్వర్యంలో పూజా దంపతులు సురిమిళ్ళ శ్రీనివాస్, తిరుమలలు అభిషేకము, పడిపూజ నిర్వహించారు. విశేషంగా భక్తజనం, హనుమాన్ మాల ధారణ స్వాములు హాజరవ్వడంతో అయ్యప్ప పాటలు, శరణు ఘోషతో మార్మోగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు ఆరెల్లి నరేందర్, భాగవతం వీరస్వామి, రత్నం శివారెడ్డి, మల్లేష్ గౌడ్, బుద్ధి లక్ష్మణ్, సంధి సుధాకర్ రెడ్డి, బండ బాపు, పంతాటి రామన్న, వేణు, భజన బృందం రామకోటి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శుల సమ్మె



నవతెలంగాణ-తరిగొప్పుల

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గ్రామ పంచాయితీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం గడువు 11-04-2023 నాటికి పూర్తి అయ్యింది. ఐన ఇంత ఎలాంటి ఉత్తర్వులు వెలువడనందున తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ పిలుపు మేరకు తాము చేపట్టబోయే సమ్మె నోటీసును శనివారం ఎంపీడీవో జయరాంకి మండలంలోని పలు గ్రామాలకు చెందిన కార్యదర్శులు ఎంపిడిఓకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.




అనుదినం జనస్వరం


నవతెలంగాణ

3

జనగామ, మహబూబాబాద్

ఆదివారం 16.04.2023





ఎల్‌ఓసీ చెక్కు అందజేత



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని సిరిపురం బీఆర్ఎస్ పార్టీమాజీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులుకోరిపెల్లి శ్రీనివాస్ రెడ్డికి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో ఆపరేషన్ అయి చికిత్స పొందుతుండగా విషయాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కితెలియజేయగా వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,50,000 వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును ఇప్పించివారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేయడం జరిగింది. వారి వెంటలింగాల గణపురం పిఎసిఎస్ డైరెక్టర్ వేముల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘనపురం

భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు కళ్లెం గ్రామంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. జయంతి వేడుకల అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ,స్నేహ యూత్ అధ్యక్షులు మబ్బు క్రాంతి కుమార్, మబ్బు కన్నయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత మబ్బు పరశురాంని శాలువాతో, పగిడితో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామవాసి మబ్బు పరశురాం లెక్చరర్‌కి జాతీయస్థాయి అంబేద్కర్ అవార్డు రావడం అనేది మా గ్రామంలోని ప్రజలందరికీ చాలా సంతోషకరం అని మీరు ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ నాకు ఈ సత్కారం లభింపచేసిన అంబేద్కర్ యువజన సంఘానికి మరియు స్నేహ యూత్ సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్, మార్పు శ్రీనివాస్ రెడ్డి,మబ్బు మల్లేష్, అంజయ్య, శ్రీధర్,రాజ్ కుమార్, నాగరాజు, శ్రీనివాస్, శేఖర్, కనకరాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

అగ్నిమాపక సేవలపై అవగాహన



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రమాదవశాత్తు జరిగే అగ్ని ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తుల పరి రక్షణకు అగ్నిమాపక సేవలను సద్వినియోగం చేసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారి ఎల్. దయాసాగర్ తెలిపారు.అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా శనివారం ప్రమాదవశాత్తు ఏర్పడే మంటలను ఆర్పి వేసేందుకు మండల కేంద్రంలో గల ప్రధాన కూడలల్లో డెమో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ అగ్ని మాపక శాఖ అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. అగ్ని ప్రమాదాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తిన అగ్నిమాపక సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి అగ్నిమాపక ప్రమాదాలు సంభవించిన సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నివారణ చర్యల పట్ల అగ్నిమాపక శాఖ కరపత్రాలను, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పి.కిరణ్ కుమార్,జి. శ్యాంసుందర్, పి.సందీప్,పి. అశోక్,బి.వెంకటేశ్వర్లు,ఆర్. వెంకటేష్,పి.నర్సింహ్మా,కె.రాజు,ఆలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ దేవస్థానం డైరెక్టర్ శ్రీనివాస్ మృతి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందినజీడికల్ దేవస్థానం డైరెక్టర్ కారంపూడి శ్రీనివాస్ శనివారం అకాల మరణం చెందారు. వారి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ , జనగామ దిశ కమిటీ సభ్యులు ఉడుగుల భాగ్యలక్ష్మి, దేవస్థానం చైర్మన్ సానిక మధు, చైర్మన్ శ్రీశైలం,మండల కో ఆప్షన్ మెంబర్ జానీ, మండల సీనియర్ నాయకులు ఎదునూరి వీరన్న, ఎడ్ల రాజు,లింగాల వెంకటేష్, కారంపూడి చంద్రయ్య, వేముల శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్లు కొత్తకొండ గోవర్ధన్, కామిడి రాజశేఖర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కొడువటూరు గ్రామానికి చెందిన రమేష్ ఇటీవల కాలంలో మతి చెందాగా శనివారం ఆకుటుంబానికి 50కిలోల బియ్యం సామాజిక సేవాకర్త, బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి అందిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నీల శైలజ రమేష్, బూత్ అధ్యక్షులు చిరంజీవి, వార్డు మెంబర్ నీల కనకయ్య, పరుశరాములు, సిద్దులు, గణేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన పిండిపోలు మధుసూదన్ ఇటీవలే మృతి చెందడంతో ముత్తారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002లో పదవ తరగతి చదివిన స్నేహితులు స్నేహితుడి (మృతుడి) కుటుంబాన్ని ఆదుకునేందుకు మతుడి కుమార్తెల పేరున 54 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. తోటి మిత్రునికి చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెరుకు చంద్రశేఖర్ గౌడ్, కడపల్ల సోమేశ్వర్, ఆకుల సతీష్, బండ రామచందర్, లక్ష్మణ్ కుమారస్వామి తాళ్లపల్లి రాము, అంబటి రాము, గ్యారయాకయ్య, చింతకింది వెంకటేశ్వర్లు, అవినాష్, ప్రవీణ్, సారంగపాణి, జిలుకర రాజు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె బాటలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



నవతెలంగాణ-పెద్దవంగర

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయకుంటే టీపీఎస్ఎఫ్ పిలుపు మేరకు ఈ నెల 28 నుంచి సమ్మె చేపడతామని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్ అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం చెప్పిన దానికంటే ఎక్కువగా పనులు నిర్వహించామని, మూడేళ్ల నుంచి నాలుగేళ్లకు ప్రొబెషనరీ పీరియడ్‌ను పొడిగించినా పని చేశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలే తమను గుర్తించి రెండేళ్ల కాలాన్ని ప్రొబెషనరీ పీరియడ్‌గా పరిగణించి, ఆ తర్వాత నుంచి పేస్కేల్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మురళి, మణికుమార్, మహేష్, రవి, వీరన్న, రాజు, రజిత, గీత, పావని పాల్గొన్నారు.

రైతన్నకు మబ్బుల దడ

ఆందోళనలో అన్నదాతలు - వరి పంటను కాపాడుకునేందుకు ఆరాటం - వరి కోత మిషన్ల కోసం పోటాపోటీ

నవతెలంగాణ-పాలకుర్తి

ఆరుగాలం కష్టపడిన రైతన్నకు పంట చేతికొచ్చే సమయానికి మబ్బులు దడ పుట్టిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా ఎండలు మండడంతో, వాతావరణంలో ఒక్కసారిగా మార్పు రావడంతో పాటు మబ్బులు కమ్ముకోవడం వల్ల అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. తెలంగాణలోని పలుజిల్లాలకు వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ ప్రకటించడం, దానికి తోడు గురువారం సాయంత్రం నుండి మబ్బులు కమ్ముకోవడంతో కోతకొచ్చిన వరి పంటను కాపాడుకునేందుకు రైతులు ఆరాటపడుచున్నారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో సుమారుగా 35 వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేసిన అన్నదాతలు కరెంటు కోతలను సైతం లెక్కచేయకుండా,చాలీచాలని సాగునీరు వరిపంటకు అందిస్తూ, పలు రకాల తెగుళ్ల వరి పంటను ఆశించినప్పటికీ వేల రూపాయల పెట్టుబడులు పెట్టి రైతన్నలు వరి పంటను కాపాడుకున్నారు. తెగుళ్ల బారిన పడిన వరి పంట చేతికొచ్చే సమయం ఆలస్యమైనప్పటికీ ప్రకతి రైతన్నలను పరేషాన్‌కు గురిచేస్తుంది. మబ్బులతో భయాందోళనకు గురవుతున్న రైతులు వరి పంటను కాపాడుకోవడం కోసం పోటీ పడుచున్నారు. వరి పంటను కోసే వరి కోత యంత్రాలు గ్రామీణ ప్రాంతాల్లో అరకొరగా ఉన్నప్పటికీ వరి కోత యంత్రాల కోసం రైతులు పోటీ పడుతూ బారులు తీరుచున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడ నామమాత్రంగా వరి కోతలు ప్రారంభమైనప్పటికీ ఎక్కువ శాతం వరి పంటలు కోతకు రెడీగా ఉండడంతో వరి కోత యంత్రాల యజమానులకు డిమాండ్ పెరిగింది. వరి కోతలను రాష్ట్ర ప్రభుత్వం దష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు సబ్సిడీపై వరి కోత యంత్రాలు అందించాలని రైతులు కోరుచున్నారు.



తోడేండ్లకుంటను తోడేస్తున్నారు

అనుమతులు లేకుండానే రియల్టర్లు మట్టి తరలింపు - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి

రియాల్టర్లు తమ భూములను చదును చేసుకునేందుకు తోడేండ్ల కుంట పై కన్ను వేశారు. శుక్రవారం మండలంలోని ముత్తారంలో ఎలాంటి అనుమతులు లేకుండా రియల్ టర్లు మట్టిని తోడేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం గమన హారం. రియల్ టర్ కొనుగోలు చేసిన భూమిలో పెద్ద పెద్ద గుండ్లు ఉండటంతో గుండ్లను తొలగించి గుంతలు ఏర్పడ్డ చోట గుంతలను పూడ్చేందుకు భారీ యంత్రాలతో పాటు వాహనాలను తోడేళ్ల కుంటలో మొహరించి యదేచ్ఛగా వందలాది ట్రిప్పుల మొరాన్ని తరలించారు.ముత్తారం గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి అనుమతి తీసుకున్నానని రియల్‌టర్ గ్రామస్తులను తప్పుదోవ పట్టించి యదేచ్ఛగా మట్టిని తోడేశాడు. ఎవరి అనుమతులు లేకుండా రియల్ టర్ తోడేళ్ల కుంటలో మట్టిని తవ్వేస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు అంటి ముట్టనట్లుగా వ్యవహరించడంతో రియల్ టర్లకు అక్రమార్లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని చర్చ జరుగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా రియాల్టర్ తోడెండ్ల కుంట పై కన్ను వేయడంతో గ్రామపంచాయతీ ఆదాయానికి గండి పడుతుందని గ్రామస్తులు తెలిపారు. మండలంలోని చెరువులు, కుంటలలో రియేటర్లతో పాటు అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వేస్తున్న సంబంధిత శాఖల అధికారులు అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో చెరువులు కుంటలను ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వినప్పటికీ అధికారుల కంటికి కనబడుట లేదా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు రియల్టర్లు అక్రమార్కుల ఆటల ను కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మట్టి తవ్వకాలపై సంబంధిత శాఖల అధికారులు స్పందించకపోవడం రియాల్టర్లకు అక్రమార్కులకు ఇష్టారాజ్యంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.



విమలా రణదీవే స్ఫూర్తితో శ్రామిక మహిళలు పోరాడాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

స్వాతంత్రోద్యమ నాయకురాలు, ట్రేడ్ యూనియన్ నాయకురాలు విమల రణదీవే పోరాట స్ఫూర్తితో శ్రామిక మహిళలు తమ హక్కుల సాధనకై పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపు నిచ్చారు. విమల రణదీవే 108వ జయంతి వారోత్సవాల్లో భాగంగా శనివారం సిఐటియు ఆఫీసులో సభ నిర్వహించారు. ముందుగా విమలా రణదీవే చిత్రపటానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చింత మౌనిక, కో కన్వీనర్ తోట పుష్పలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తోట పుష్ప అధ్యక్షతన జరిగిన సభలో ఉపేందర్, మౌనికలు పాల్గొని ప్రసంగిస్తూ విమల రణదీవే 12 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర దినోత్సవంలో పాల్గొని జైలు జీవితం అనుభవించారని తెలిపారు. అఖిల భారత శ్రామిక మహిళ సమన్వయ కమిటీ వ్యవస్థాపక కన్వీనర్‌గా అంగన్వాడి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలన మహిళల హక్కులు కాలరాయటంతో పాటు,భద్రత లేక దౌర్జన్యాలు పెరిగి పోయాయని తెలిపారు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలు జీతం లేని సేవా, సంరక్షణ పనులు చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం అందించే పనులు చేస్తున్న స్కీంవర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని విమర్శించారు. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వేతనాలు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారని తెలిపారు. మహిళలు ఏమి ధరించాలి, ఎవరితో మాట్లాడాలనే విషయాలపైఆంక్షలు విధిస్తున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామిక మహిళల శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వాలని, పురుషులతో సమానంగా కనీస వేతనాలు చెల్లించాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హక్కుల పరిరక్షణకు శ్రామిక మహిళలు ఐక్యంగాపోరాటాలు నిర్వహించినపుడే విమల రణదివేకి అర్పించే నిజమైన నివాళియని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, వెలిశాల సుధాకర్, నీలం కష్టవేణి, స్నేహబిందు, కొత్త రజిని, గుగులోత్ ఝాన్సీ, వేముల రుజన్య, సరస్వతి, రేణుక, అరుణ, సమత తదితరులు పాల్గొన్నారు.



భూమి కూలీ ఉపాధికై ఉధృతమైన పోరాటాలు చేయాలి

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

భూమి కూలి ఉపాధి కై ఉదతమైన పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపు నిచ్చారు. శనివారం రోజున మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా హాజరైన జి.నాగయ్య మాట్లాడుతూ భూమిలేని పేదలు సమాజంలో సగభాగం ఉన్నారని వారందరికీ భూమి పంచడం ద్వారా పేదరికం నుండి దూరం చేయవచ్చు అని భూస్వాములు పెత్తందారులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధీనంలో ఉన్న మిగులు భూములు ప్రభుత్వ భూములు బయటికి తీసి పేదలకు పంచాలని నాగయ్య డిమాండ్ చేశారు లేనిపక్షంలో పేదలని సమీకరించి సంఘం ఆధ్వర్యంలో పేదలకు భూములు పంచుతామని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్నికి నిధులు తగ్గించి సవరణలు తీసుకొచ్చి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నదని అన్నారు. ఉపాధి కూలీల నోట్లో మన్ను కొట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలు పాల్పడుతున్నదని మండిపడ్డారు. పేదలందరికీ రేషన్ కార్డు పై 16 రకాల నిత్యావసర సరుకులు అందించి ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, జిల్లా అధ్యక్షులు మండ రాజన్న, సహాయ కార్యదర్శి కుర్ర మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకళ, బాణాల రాజన్న, వంగూరు వెంకటేశ్వర్లు, ఉప్పనపల్లి శ్రీనివాస్, చేపూరి గణేష్, గుండు సురేష్, షేక్ మన్సూర్, స్వామి, రామేశ్వరం, యాదగిరి, అనంత చారి, పులి వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి పుల్లూరు దేవయ్య, మంజుల ఆనందరావు పాల్గొన్నారు.



రైతు సంక్షేమం కోసమే మార్కెట్ కమిటీ

చైర్మన్ బాల్దె సిద్ధి లింగం



నవతెలంగాణ-జనగామ

రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ లక్ష్యంగా పనిచేస్తుందనిజనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ది లింగం అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ జనగామ కార్యాలయంలో పాలకవర్గ మొదటి సమావేశం బాల్దె సిద్ది లింగం గారి అధ్యక్షతన జరిగినది. ఇట్టి సమావేశం నందు నూతన కవార్డ్ షెడ్ నిర్మాణము పూర్తి చేయుటకు ప్రతిపాద నలు పంపుట గురించి, మార్కెట్ యార్డు నందు రైతులకు, వ్యాపారులకు, వినియోగదారులకు ఐదు రూపాయల భోజనము పెట్టుట గురించి కమిటీ సమావేశము నందు ప్రతిపాదనలు పంపుటకు తీర్మానించనైనది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఎలాంటి దళారుల బెడద లేకుండా రైతులు నేరుగా మార్కెట్ యార్డులో పండించిన పంటలను అమ్ముకోవాలని సూచించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మూసిపట్ల విజయ్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ గోకుల జమున, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కె.నాగేశ్వర శర్మ కమిటీ సభ్యులు మాల రాజు, శివరాత్రి రాజ్ కుమార్, నూనెముంతల యాకస్వామి, బసవ గాని బాల మల్లేష్, సేవెల్లి మధుసూదన్, గువ్వల రవి, బూశిగంపల ఆంజనేయులు, జి.జీవన్ కుమార్,బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

దళిత బంధు పక్కదారి పట్టిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

తుప్పతి శ్రీనివాస్ తీన్మార్ మల్లన్న టీం జనగాం జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-బచ్చన్నపేట

దళిత బంధు పక్కదారి పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనితీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత బంధు పక్కదారి పట్టిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని పూరి గుడిసెలున్న పేదలకు దక్కని దళిత బంధు అధికార పార్టీ కార్యకర్తలకే అడ్డగోలుగా దళిత బందు స్కీమ్లను కట్టబెటుతున్నట్లుగా కనిపిస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఇచ్చిన అర్హుల జాబితా అధికారులు వెంటనే విడుదల చేయాలి పైరవీలతో దళిత బందును పక్కదారి పట్టిస్తున్న కొంతమంది జిల్లా అధికార పార్టీ నాయకులు కేసీఆర్ ప్రవేశ పెట్టిన దళిత బందు పథకం జనగాం జిల్లాలో పూరి గుడిసెలలో ఉన్న దళితులకు కాకుండా అధికార పార్టీ కార్యకర్తలకే అప్పనంగా కట్ట బెట్టడం సరి కాదని, జిల్లాలోని మండలాల వారిగా దళిత బందు పొందిన లబ్ధిదారుల జాబితాను జిల్లా అధికారులు వెంటనే విడుదల చేయాలని, ఇప్పటివరకు దళిత బందు పొందిన దళితులలో తొంబై శాతం కు పైగా అధికార పార్టీ కార్యకర్తలే లబ్ది పొందారని , ఆర్థికంగా ఉండి కూడా పలువురు దళిత బందు తీసుకున్నారని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలను జిల్లాలోని కొంతమంది అధికార నాయకులు తుంగలో తొక్కి, పైరవీలతో దళిత బందును పక్కదారి పట్టిస్తున్నారని, జిల్లా అధికారులు వెంటనే విచారణ జరిపి అక్రమార్కుల పై చర్యలు తీసుకొని నిరు పేద దళితులకు దళిత బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

టిపిఎస్ఎఫ్ పిలుపు మేరకు పంచాయతీ కార్యదర్శుల సమ్మె నోటీస్

నవతెలంగాణ-బచ్చన్నపేట

పంచాయతీ కార్యదర్శుల ఇబ్బందులను తొలగించేందుకు టిపిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ద్వారా తీసుకున్న కార్యాచరణకు మద్దతుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కోసం బచ్చన్నపేట్ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాయిల్డ్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్ల అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం చేపట్టారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో జిల్లా రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు పూసనాల రమేష్, ప్రధాన కార్యదర్శి రామిని శ్రీధర్, కోశాధికారి పెండ్లి దిలీప్ రెడ్డి, సహాయ కార్యదర్శి దుగ్గంపూడి కిరణ్ కుమార్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు కొత్త శ్రీనివాస్, మంగ శ్రీశైలం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

దుర్గామాత ఆలయానికి పెయింటింగ్ వేయించిన దాత

నవతెలంగాణ-బచ్చన్నపేట

సొంత ఖర్చులతో దుర్గామాత ఆలయానికి పెయింటింగ్ వేయించి దాతృత్వాన్ని చాటుకున్నారు. శనివారం మండలంలోని వీఎస్ఆర్ నగర్ కట్కూర్ దుర్గామాత ఆలయంకు పుట్ట భూదేవి నర్సయ్య జ్ఞాపకార్థం కుమారుడు కోడలు పుట్ట సుశీల దేవి సత్తయ్య పూర్తి పెయింటింగ్‌ను సుమారు 35వేల రూపాయలతో వేయించడం జరిగింది. వారికి ఆలయ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

నేడు ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష : కృష్ణవేణి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు నేడు పాఠశాల ఆవరణలో ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ కృష్ణవేణి తెలిపారు.శనివారం ఆమె మాట్లాడుతూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్ష కేంద్రం వద్దకు హాజరు కావాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

సీఎం సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను శనివారం ఈ సందర్భంగా మండల కేంద్రంలో బచ్చన్నపేటకు రెండు లక్షల 6500, 38,000 ఇటుకలపల్లి, 42,000 కేసిరెడ్డిపల్లి,93,500 నాగిరెడ్డిపల్లి, 16,000 గోపాల్ నగర్,1,10,000 కట్‌కూర్,60,000 పోచన్నపేట, 20,000 నారాయనపురంలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రైసా అధ్యక్షులు ఇర్రీ రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి పథకాలు దేశంలో ప్రతి రాష్ట్రం అవలంబించే తీరుగా మారిందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అలాగే దేశంలో కూడా పగ్గాలు చేపట్టడానికి ముఖ్యమంత్రి నడుం బిగించారన్నారు. బిజెపి హటావ్ దేశ్ బచావో అన్న నినాదంతో ముందుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వడ్డేపల్లి మల్లారెడ్డి , కుందేన మల్లేశం, పర్వతం మధు ప్రసాద్, ఎంపీటీసీల ఫోరంంంం మండల అధ్యక్షుడు దూడల కనకయ్యయ కర్నాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ నిరసనకు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ప్రశ్న పత్రాల లీకేజీ పై నిరసనకు వరంగల్ కాకతీయ యూనివర్సిటీ చౌరస్తాలో జరగబోయే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉప అధ్యక్షుడు బేజాడి బీరప్ప జెండా ఊపి వాహనాలను తరలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్ ,బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ,మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా కర్యవర్గ సభ్యుడు సందీప్,సీతారాములు,రామయ్య ,శ్రీకాంత్,జలెందర్ రామచంద్రం,నారయణ,భాస్కర్,రాంబాబు,రమేష్,బూత్అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విలీన గ్రామాల అభివృద్ధికి నిధులు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల అభివృద్ధి నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే శంకర్ నాయక్ పట్టణంలోని ఆరో వార్డులో ప్రజాది పేట బేతోలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు కేటాయించిన 50 లక్షల రూపాయల నిధులు పనులను ఎంపిక చేశారు. ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోగుల రాజు, డౌలగర్ శంకర్, జన్ను మహేందర్, దార యాదగిరి, సంతోష్, రాంజీ, బాబా పాల్గొన్నారు.

ఛలో 'వరంగల్' కు తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దవంగర

వరంగల్‌లో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్‌కు మండలం నుండి బీజేపీ శ్రేణులు శనివారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. సభకు వెళ్లే వాహనాలకు బీజేపీ రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పలు పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని, లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సుదీర్ఘ కాలంగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వమే న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, మండల నాయకులు సాయిని రవి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు తలారి సోమయ్య, జలగం ఆనంద్, జాటోత్ శంకర్, గణపురం బిక్షపతి, ధరావత్ విజేందర్, నవీన్, జాటోత్ మోహందాస్, సందీప్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దని, గూడంబ, గంజాయి లాంటి డ్రగ్స్ కిదూరంగా ఉంటూ ఒక లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు ఊరుకి మంచి పేరు తీసుకరావాలని ఎస్ఐ తిరుపతి పేర్కొన్నారు. జై బీమ్ యూత్ కల్వల వారు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఎస్ఐ ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఊరి ప్రయాణాలు చేసే ముందు ఇరుగు,పొరుగు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునభద్రాద్రి,వార్డుసభ్యులు,గండి శ్రీను, కొంటాం శ్రీను, కందిపాటీ మాదవి శ్యామ్, జల్లే లచ్చయ్య,మోడెమ్ వెంకన్న, జైహిందురెడ్డి సర్, వేల్పుల రామచంద్రు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ధనసరి గ్రామానికి చెందిన సిరికొండ భాస్కర్ స్వప్న కుమార్తెలు దీపాన్విత, భార్గవిలను బిఆర్ఎస్ నేతలు ఆశీర్వదించారు. శనివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కేసముద్రం మండల ఎంపీపీ ఓలం చంద్ర మోహన్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మండలాధ్యక్షులు నజీర్ అహ్మద్, మండల రైతు కో ఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గ్రామ రైతు కో ఆర్డినేటర్ వేం సంపత్ రెడ్డి పాల్గొన్నారు. రైతు కో ఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, చిలువేరు సమ్మయ్య గౌడ్ చిన్నారులకు నూతన వస్త్రాలు బహూకరించారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షులు తునికిపాటి నాగేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాతా గణేష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రామూర్తి గౌడ్ కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనసరి కోటమ్మ, ఎంపిటిసి తిరుమల శైలజ, ఆత్మ కమిటీ జిల్లా నాయకులు ఏనుగుల ఐలయ్య, కోశాధికారి సూరం సుధాకర్ రెడ్డి, మండల నాయకులు యల్లవుల మల్లయ్య, రైతు సమన్వయ కమిటీ మండల కో ఆర్డినేటర్ రేఖ ఉప్పలయ్య, మండల నాయకులుపగడాల శ్రీను, మూడ్ వీరన్న, హట్య, యూత్ అధ్యక్షులు లక్ష్మణ్, సుధపల్లి నారాయణ రెడ్డి, యూత్ నాయకులు చిన్న వీరన్న, సైదులు, భరత్, సునీల్, సాయి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డుకు ఎంపికైన సర్పంచ్ దార్ల రాంమూర్తి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

30 సంవత్సరాలకు సామాజిక, దళిత విప్లవోద్యమాలలో సేవలందించి, ఉపాధ్యాయ, రాజకీయ రంగాలలో అనేక మంది ప్రజలను, యువతను, మహిళలను చైతన్యపరచడమే గాక, అంబేద్కర్ సూచించిన మార్గాన్ని అనుసరిస్తూ దళిత అభ్యున్నతికి పాల్పడుతున్న మేజర్ గ్రామ పంచాయితీ ఇనుగుర్తి గ్రామ సర్పంచ్, సీనియర్ దళిత, సామాజిక ఉద్యమకారుడు దార్ల రాంమూర్తి రాష్ట్ర స్థాయిలోప్రతిష్టాత్మకమైన దళితరత్న అవార్డుకు ఎంపికయ్యారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలలో బాగంగా రవీంద్రభారతి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తికి ఉత్సవాల కమిటీ చైర్మన్లు జంగా శ్రీనివాస్, మేడి పాపయ్య, దళిత నాయకుడు గడమండ్ల చెన్నయ్య తదితర ప్రముఖులు అవార్డును ప్రధానం చేశారు. పూల మాల, శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు.దళితరత్న అవార్డు స్వీకరించిన సర్పంచ్ దార్ల రాంమూర్తిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన నివాసంలో అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం రవిచంద్ర మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి సామాజిక, ప్రజాసేవలో కొనసాగుతున్న ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ దార్ల రాంమూర్తికి దళితరత్న అవార్డు రావడం సంతోషకరమని, ఏ రంగంలోనైనా నిజాయితీ, భాధ్యత, నిబద్ధతతో పనిచేస్తే అవార్డులు వాటంతటవే వస్తాయని, అంబేద్కర్ సూచించిన మార్గంలో ప్రజాసేవలో, సామాజిక అవగాహనతో ముందుకు వెళ్ళాలని, మరిన్ని ప్రశంసలు, అవార్డులు సంపాదించాలని, ఇనుగుర్తి గ్రామం ఇటీవల ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో గ్రామం మరింత అభివృద్ది చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీతో పాటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, యూత్ నాయకులు దార్ల భాస్కర్, తమ్మడపల్లి కుమార్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు స్వీకరించిన సర్పంచ్ దార్ల రాంమూర్తి మాట్లాడుతూ తనను దళితరత్న అవార్డుకు ఎంపిక చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్లకు, దళిత సంఘాల నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుతో తనపై మరింత భాధ్యత పెరిగిందని, ప్రజాసేవలో ముఖ్యంగా దళిత సంక్షేమం కోసం మరింత నిబద్ధతతో పోరాడుతానని తెలిపారు. అవార్డు రావడానికి తోడ్పాటునందించిన ఇనుగుర్తి గ్రామ ప్రజానీకానికి, తనకు ఎళ్ళవేలలా అన్నివిధాలా సహకరిస్తూ ప్రోత్సహిస్తూ అభినందనలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, గాయత్రీ గ్రానైట్స్ గ్రూప్ అధినేత వద్దిరాజు కిషన్, తన సహచర ప్రజాప్రతినిధులకు, ఇనుగుర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ ప్రతిష్టాత్మక దళితరత్న అవార్డు పొందటం పట్ల రాంమూర్తి స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు, అనుచరులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏఐకేఎంఎస్ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

ఈనెల 25,26,27 తేదీలలో యాదాద్రి జిల్లా ఆలేరులో నిర్వహించే అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ మండల నాయకులు గౌని భద్రయ్య కోరారు. మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలోని ఎన్ డి కార్యాలయంలో రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక అన్న దాతలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటి వరకు దాని ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బలమైన రైతు కూలీ ఉద్యమాలను చేపట్టేందుకు రైతాంగం, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఈ మహాసభలలో చర్చించి ఉద్యమ కార్యాచరణను రూపొందించుకుంటామని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలకు రైతు, కూలీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్. చంద్రయ్య, రాంబాబు, కె. వెంకన్న, రోశయ్య ఉన్నారు.

ముగిసిన సడాలమ్మ జాతర

నవతెలంగాణ-తాడ్వాయి

అంగరంగ వైభవంగా సాగిన శ్రీ కారుకొండ సడలమ్మ జాతర భూపతిపూర్-అన్నారం శనివారం తో జాతర ముగిసింది. 11 రోజులు జరిగిన కారుకొండ సడలమ్మ జాతర కారుకొండ సడలమ్మ దేవతలు వన ప్రవేశం చేయడంతో ఆఖరి ఘట్టం ముగిసింది.. చివరి రోజు కూడా భక్తులు భారీగానే తరలివచ్చారు. చివరి రోజున కూడా చాలామంది ప్రముఖులు కారుకొండ సడలమను దర్శించుకున్నారు. భక్తులు రోడ్ల పైన కూర్చుని ఉండగా వారిపై నుండి కారుకొండ సడలమ్మ వనదేవత నడుచుకుంటా వెళ్తే వారికి మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. ఆదివాసి పూజారులు వాయిద్యాలతో ఆదివాసి సాంప్రదాయం ప్రకారం ఆదివాసి సంప్రదాయాల తో వన ప్రవేశం చేయించారు. పూజారులు ఎట్టి కష్టారావు, ఎట్టి మహేష్, భుజంగారావు, వెంకన్న, మల్లయ్య, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదర్శ యూత్ అధ్యక్షులు పాయం కళ్యాణ్, తాటి నవీన్, ఎట్టి నవీన్, దాట్ల నవీన్ జాతర క్రీడలు వీరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బడే రాంబాబు, తల్లడి లక్ష్మయ్య, తాటి మల్లయ్య, సిద్దపేట రమేష్ బచ్చలి తరుణ్, తల్లడి రాజు, బడే రాందాస్, ఎట్టి వెంకన్న, వడ్డలు గ్రామ పెద్దలు దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా, ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లానుండి కూడా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సడలమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజున సడలమ్మ దొంతోని గుట్టకు సాగనంపారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి, సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

జాతరకు ప్రముఖులు ఆర్థిక సహాయం

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల భూపతిపూర్-అన్నారం గ్రామాలలో అంగరంగ వైభవంగా జరిగిన కార్కొండ సడలమ్మ జాతరకు ములుగు జడ్పీ వైస్ చైర్మన్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ లు ఆర్థిక సహాయం అందించారు. కారుకొండ సడలమ్మ జాతర క్రీడలకు పదివేల రూపాయల విలువ చేసే బహుమతులు అందించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క 10 వేల రూపాయలు, తాడ్వాయి కాంగ్రెస్ ఇంచార్జ్ బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐదువేల రూపాయలు మొత్తం 15 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ నుండి ఆర్థిక సాయం అందించారు. చాలామంది వివిధ గ్రామాల ప్రముఖులు కూడా జాతరకు బహుమతులు అందించారు.



కేసుల నమోదులో నిబంధనలు పాటించాలి : డీఎస్పీ రమణబాబు

నవతెలంగాణ-మహబూబాబాద్

ట్రాఫిక్ కేసులను నమోదులో పోలీస్ సిబ్బంది నిబంధనలు పాటించాలని డిఎస్పి రమణబాబు సూచించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హల్ నందు ట్రాఫిక్ వర్టికల్స్‌లో భాగంగా ట్రాఫిక్ సిబ్బంది విధులు,ఇ చాలాన్ నమోదు చేసే విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై ఆన్‌లైన్లో కేసు నమోదు చేయడం, కౌన్సెలింగ్ చేయడం, కోర్టులో చార్జిషీటు దాఖలు, తదితరుల అంశాలపై ట్రాఫిక్ సిబ్బందికి అవగాహన కల్పించారు.వాహనదారులపై విధి నిర్వహణ సందర్భంగా వ్యవహరించే తీరు, వాహనాల జప్తు చేసే విధానాన్ని ఆయన వివరించారు. చట్ట వ్యతిరేఖంగా, నిబంధనలు అతిక్రమించే వారికి శిక్షలు పడే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. తమ పరిధిలో విద్యార్థులకు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్ సేఫ్టీపై అవగాహ న కల్పించాలన్నారు. చట్టాలను అమలుచేసే పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో అతిక్రమించవద్దని, ద్విచక్ర వాహనం నడిపే వారు పోలీసు సిబ్బంది హెల్మెట్ కచ్చితంగా ధరించాలని ఆయన సూచించారు. కారునడిపే సిబ్బంది సీట్ బెల్ట్ పెట్టుకోవా లన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ సిబ్బంది అధికారులు ప్రతి ఒక్కరూ సీపీఆర్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రైమరీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో సీపీఆర్ విధనాన్నీ సిబ్బందికి చూపించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రమణ బాబు,టౌన్ సీఐ సతీష్,రూరల్ సీఐ రమేష్,ట్రాఫిక్ ఎస్.ఐ బద్రునాయక్, ఎస్.ఐలు రవి, గోపి ట్రాఫిక్ సిబ్బంది, బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

భూఆక్రమణలకు పాల్పడలేదు : పగిడిపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ విషయంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొప్ప వీరయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను అంబేద్కర్ యువజన సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరశించినందుకే తనపై భూ ఆక్రమణ తప్పుడు ప్రకటన చేస్తున్నాడని బుచ్చంపేట మాజీ సర్పంచ్, ఆత్మ మాజీ చైర్మన్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో అన్నారు. 35 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉండి అంబేద్కర్ మార్గంలో సేవ చేస్తున్నానన్నారు. నాకుటుంబంలోని సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం 2017లో నాకు మండల కేంద్రంలో సర్వే చేసి అన్ని హక్కులతో ఇంటిస్థలాన్ని మంజూరీ చేసిందన్నారు.నీ తప్పుడు ఆరోపణలతో రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేస్తే సంబందిత భూ డాక్యుమెంట్లను రెవిన్యూ అధికారులకు అందజేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మంగపేట తదితర మండలాల్లో గిరిజన చట్టాలను అడ్డుపెట్టుకుని ఇళ్లు కట్టుకుంటున్న గిరిజనేతరులను బెదిరిస్తూ దందాలు, సెటిల్మెంట్లు చేస్తూ డబ్బు వసూళ్లకు పాల్పడుతున్న నీవు నాపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మంగపేట మండలంలో గిరిజన గిరిజనేతర కేసు గౌరవ కోర్టు పరిధిలో ఉండగా సోదర భావంతో జీవస్తున్న ప్రజల మధ్య గిరిజన చట్టాల పేరుతో గిరిజనేతరులను నోటీసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ చట్టాలను గౌరవించే అంబేద్కర్ వాదులమైన మాపై నిందలు మోపుతున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న నీవు ఏనాడు మండలంలోని గిరిజన పిల్లలకు విధ్యనందించక మోసం చేస్తున్నావని అన్ని ఆధారాలతో నీపై కేసులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. నీబారిన పడిన అమాయక ప్రజలకు అండగా ఉంటామని నిన్ను ప్రశ్నించిన 21 మంది ప్రజాసంఘాల నాయకులను నువ్వు భహిష్కరిస్తున్నట్లు రాజ్యాంగవిరద్ధ వ్యాఖ్యలు చేసిన గొప్ప వీరయ్యపై రౌడీషీట్ నమోదు చేయాలని వెంకటేశ్వర్లు ప్రకటనలో డిమాండ్ చేశారు.

వీరయ్య వ్యాఖ్యలు వక్రీకరించొద్దు

ఆదివాసీ(గిరిజన)ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-మంగపేట

ఆదివాసీ సీనియర్ నాయకులు గొప్ప వీరయ్యరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పైచేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని ఆదివాసీ(గిరిజన) సాంస్కృతిక, సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. సంఘం మండల అధ్యక్షులు చింత కృష్ణమూర్తి అధ్యక్షతన శనివారం సమావేశమైన నాయకులు గొప్ప వీరయ్య చేసిన వ్యాఖ్యలపై చర్చించినట్లు తెలిపారు. కుమ్రం భీమ్ విగ్రహ నిర్మాణానికి స్థలం కోసం ప్రయత్నించినపుడు అనుమతి నిరాకరించిన సందర్భంలో అంబేద్కర్ విగ్రహానికి అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారే తప్ప అంబేద్కర్‌ను కించపరచలేదని అన్నారు. సమావేశంలో ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక, సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మద్దెల అంజయ్య, గౌరవ అధ్యక్షులు తల్లడి నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పొదెం కృష్ణ ప్రసాద్, గొప్ప వీరయ్య, గొప్ప సమ్మారావు, కొండ చెంచయ్య, కోటే నాగేశ్వర్‌రావు, సూరటి నాగేశ్వర్ రావు, మద్దెల నాగేశ్వర్ రావు, తోలెం కష్ణయ్య, మడి మల్లయ్య, గుండం పురుషోత్తం, మోడెం వెంకటేశ్వర్లు, వాసం సారంగపాణి, కొమరం శ్రీనివాస రావు, పూనెంశ్రీనివాసరావు, కోరేం శ్రీను, కొమరం రామయ్య, పొడెం సమ్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు సబ్ రిజిస్టార్ తస్లీమా చేయూత

నవతెలంగాణ-ములుగు

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆసరాగా నిలిచారు. ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన జహేద బేగం ఇల్లు ఇటీవలే ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది, దీంతో వారు నిరాశ్రయులయ్యారు.శనివారం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యంతో ఉండాలని చెప్పారు.సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,కొంత నగదు అందించి సహధయాన్ని చాటుకున్నారు.తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

1వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ములుగు

2023-24 సంవత్సరానికిగాను ములుగు జిల్లాలోని యస్సి బాలబాలికల నుండి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేటలో 1వ తరగతి ప్రవేశం కోరకు దరఖాస్తులు కోరబడుచున్నవనీ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి శనివారం తెలిపారు.ఎంపిక అయ్యే విద్యార్థులు సంఖ్య (01) ధరఖాస్తులు సంబంధిత జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, ములుగులో 7 ఏప్రిల్ 2023 నుండి (పని వేళలయందు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు) పొందగలరు. పూర్తి చేసిన దరఖాస్తులు చివరి 1 మే 2023 సాయంత్రం 05.00 గంటలకు వరకు సంబంధిత జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివద్ధి అధికారి కార్యాలయములో సమర్పించవలెననీ తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి కావల్సిన ధృవీకరణ పత్రాలు విద్యార్థిని, విద్యార్థులు 01 జనవరి 2017 నుండి 31 డిసెంబర్ 2017 సంవత్సరముల మధ్య జన్మించియుండవలెననీ,(పుట్టిన తేది ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పోరేషన్ లేదా తహసిల్దార్ (మీ సేవా) ద్వారా పొందినవి జతపరచాలి),కుల ధృవీకరణ పత్రం (మీ సేవా నుండి తీసుకున్నది మాత్రమే) విద్యార్థిని, విద్యార్థుల ఆదాయ ధవీకరణ పత్రం (మీ సేవా మండి తీసుకున్నది మాత్రమే) తల్లిదండ్రులది.(ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి 1,50,000 రూపాయలు, పట్టణ ప్రాంతం వారికి 2,00,000 రూపాయలు మించకుండా ఉండవలెను),నివాస ధవీకరణ పత్రము (మీ సేవా నుండి తీసుకున్నది మాత్రమే), విద్యార్థిని, విద్యార్థులది, రేషన్ కార్డు, ఆధార్ కార్డ్. (విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు), ప్రస్తుత పాస్ పోర్ట్ ఫోటో (దరఖాస్తులు పై అంటించాలి) విద్యార్థిని, విద్యార్థులది,తల్లిదండ్రులమొబైల్ నెంబర్లు నమోదు చేయాలని ఆమె తెలిపారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శనివారం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య కు మరియు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు బి సారయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ నాలుగేళ్ల ప్రొఫెషన్ పీరియడ్ పూర్తి చేసుకున్నందున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల ప్రొబేషన్ పీరియడ్ తో విధుల్లో చేరిన తమకు ప్రభుత్వం జీవో నెంబర్ 26 తో మరో ఏడాది పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయగా ఈ ఏడాది ఏప్రిల్ 12 నాటికి నాలుగేళ్ళ పూర్తి చేసుకున్నామని ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని, ఈనెల 28వ తేదీ వరకు ప్రభుత్వం తరఫున ఎటువంటి స్పందన లేకుంటే నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

చింతలపల్లి మత్స్య సహకార సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని చింతలపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మత్స్యశాఖ సీనియర్ ఇన్ స్పెక్టర్ యాకూబ్ అలీ పర్యవేక్షణలో శనివారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక చేపట్టారు.నూతన అధ్యక్షునిగా కుంట దేవేందర్, ఉపాధ్యక్షులుగా కుంట రవి, కార్యదర్శిగా కుంట వాసు నియమితులయ్యారు.కార్యవర్గ సభ్యులుగా కుంట యాకన్న, కుంట రమేష్, కుంట యాకయ్య, కుంట సాయిలు, కుంట సంతోష్, కుంట సంపత్‌లు ఎన్నికయ్యారు.మత్స్య శాఖ ఇన్ స్పెక్టర్ యాకూబ్ అలీ మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలంటే మత్స్యకార వత్తిపై ఆధారపడి జీవోనోపాధి సాగిస్తూ 18 ఏండ్లు వయస్సు నిండి ఉండాలన్నారు. జీవో ఎంఎస్ 98లో గుర్తించిన 30 మత్స్యకార కులాలకు చెందిన వారు సొసైటీల్లో సభ్యత్వం పొందేందుకు అర్హులని తెలిపారు. సొసైటీల్లో సభ్యత్వం కావాలనుకునే మత్స్యకారులు కుల, స్థానికత ధ్రువీకరణ పత్రాలు అధికారులకు అందజేయాల్సి ఉంటుందని, కొత్త సొసైటీల ఏర్పాటు, సభ్యత్వంతో మత్స్యకారులకు బీమా సౌకర్యంతోపాటు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ అందనున్నాయన్నారు.

నూతన కమిటీ ప్రతినిధులను ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కొత్తూరు రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి చంద్ర మూర్తిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట సోమన్న, అశోక్, ఉప్పలయ్య, వంశీ, కమలాకర్, వెంకటేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మత్తులు చేయాలి : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణం నుండి హన్మకొండకు వెళ్లే దారిలో మెయిన్ రోడ్డుపై భారీ గుంత పడిందని, దాంతో వాహనదారులతో పాటు నడిచి వెళ్లే వారు కూడా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే గుంతను పూడ్చి వేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అభి గౌడ్ మున్సిపల్ కమీషనర్ రజితను శనివారం కోరారు. ఆ మేరకు ఆయన ఆమెకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా పూడ్చకపోవడంతో అది రోజు రోజుకు మరింత పెద్దగా తయావౌతోందని, ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే పూడ్చాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరిస్తానని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు గోపి చంద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అన్ని వర్గాల వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ వారికి అవసరమైన మేరకు ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని జనగామ శాసన సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లా బాయిల్డ్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం స్థానిక ఓ వేడుకల మందిరంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మిల్లర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. వ్యాపారులు వారి కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మేరకు మద్దతు నిస్తుందన్నారు. వ్యవసాయ రంగం బలోపేతం కావడంతో మిల్లర్లకు కావల్సినంత మేరకు ధాన్యం వస్తోందన్నారు. ఉచిత విద్యుత్, సాగు నీటి సౌకర్యం కల్పన, రైతు బంధు తదితర పథకాల అమలుతో వ్యవసాయ రంగం గణనీయమైన ప్రగతిని సాధించిందన్నారు. వ్యవసాయం విషయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, మార్కెట్ చైర్మెన్ బాల్దె సిద్ధిలింగం,రైతుసంఘం నాయకులు ఇర్రి రమణారెడ్డి పాల్గొనగా అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా పజ్జూరి జయహరి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కానుగంటి ముత్తయ్య, కార్యదర్శిగా, పలువురు మిల్లర్లు వివిధ విభాగాల ప్రతినిధులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్ష ప్రతినిధులు కాని, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూరల్ జిల్లా అధ్యక్ష ప్రతినిధులు కాని ఈ ప్రమాణ స్వీకారానికి హాజరు కాకపోవడం గమనార్హం.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : బడే నాగజ్యోతి

నవతెలంగాణ -తాడ్వాయి

క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండలంలోని గంగారం గ్రామపంచాయతీ లోని భూపతిపూర్ లో శ్రీ కారుకొండ సడాలమ్మ జాతర క్రీడోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. క్రీడల్లో గెలుపొందిన టీం జట్టుకు మొదటి బహుమతికి రూ. 20,116/- రూపాయలు, ద్వితీయ బహుమతి రూ. 15,016/-, తతీయ బహుమతి 10,016/- బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్ కుమార్, సంతోష్, మాజీ సర్పంచ్ ముజాఫర్ హుస్సేన్, బడే రాంబాబు, మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షులు రేగ నరసయ్య, తల్లడి లక్ష్మయ్య, ఆదర్శ యూత్ అధ్యక్షులు పాయం కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి బొల్లు దేవేందర్, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కామారం సర్పంచ్ ఇర్ప కళ్యాణి, అనిత, వెంకటేష్, దానసరి లక్ష్మి, ఉమ్మడి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి మడె బిక్షపతి, సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, గ్రామ పెద్దలు ఆదర్శ యూత్ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

నాలుగేళ్ల ప్రొబెషనరీ కాలాన్ని పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ఏ. దేవయ్య డిమాండ్ చేశారు. ప్రొబేషనరీ కాలాన్ని పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయ ప్రతినిధికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం జరిగి 2023 ఏప్రిల్ 11వ తేదీకి నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్ ముగుస్తున్నప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జీపిఎస్ కార్యదర్శి నరేష్,ఉపాధ్యక్షులు జి.రాజు,కోశాధికారి సిహెచ్ ఉషా, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీను, మాధవి, మౌనిక, శోభ, కార్తీక్, సుధాకర్, ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు, పట్టించుకోని తక్షణమే బోర్డులు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ యోగేశ్వర్ రావుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, తక్షణమే గుర్తించి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉండబడిన 34 సర్వే నెంబరును సర్వే జరిపి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో ఇండ్లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని అట్టి వారిని గుర్తించి ప్రభుత్వ భూములైన వాటికి హద్దులు నిర్వహించి ప్రభుత్వమే స్వాధీన పరచుకొని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని అన్నారు విష్యత్తులో భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ పార్టీ చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలన్నారు. ఎర్రజెండాల తోనే గతంలో ఎంతో మంది పేదలకు భూములను పంచిన ఘనత ఉందని అన్నారు.

మోడల్ అడ్మిషన్ టెస్ట్‌కు ఏర్పాట్లు పూర్తి : డీఈవో

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణస్టేట్‌మోడల్ అడ్మిషన్ టెస్ట్-2023 ఆదివారం మహబూబాబాద్ జిల్లాలోని 11 సెంటర్లలో పరీక్ష నిర్వహించబడుతుందని డీఈవో రామారావు తెలిపారు. ఆరో తరగతి ప్రవేశ కొరకు 1737 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతుంది. అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు జరిగే పరీక్షకు ఏడవ తరగతికి 557, ఎనిమిదవ తరగతికి 507, 9వ తరగతికి 318, పదవ తరగతికి 73 మొత్తం 1455మంది విద్యార్థులు హాజరవుతారని విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష హాలుకు చేరుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలు ఏసిజిఈ మందుల శ్రీరాములు చరవాణి ద్వారా సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల

ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బానోత్ హరిసింగ్ నాయక్ జన్మదిన వేడుకలను ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సిహెచ్‌సి ఆస్పత్రిలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం ఆస్పత్రిలో రోగాలకు పాలు, పండ్లు పంచి పెట్టి హరిసింగ్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీలాల్, రత్నావత్ శంకర్, బి.శ్రీను, డి.సక్రు, ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షుడు శీలం శెట్టి రమేష్,నాయకులు ఎస్.నరసింహ, బి.మురళి,పి.లింగయ్య, ఉత్తరయ్య,భాస్కరరావు,గణేష్,అనిల్, లచ్చు ఉన్నారు.

వెంకటేశ్వర ఆలయంలో పూజలు

మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు పానుగంటి రాధాకష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్, గార్ల ఎంపిటీసి శీలం శెట్టి రమేష్,నాయకులు టి.విజయ్,బి.మురళి,ఎల్.ఉమేష్, యం.రమేష్, యం.బాన్సిలాల్, వి.వెంకటేశ్వర్లు, రాములు తదితరులు ఉన్నారు.

17న జాతర వేలం పాటలు

నవతెలంగాణ-మంగపేట

మే 1 నుండి 10 వరకు మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి గుట్టపై జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు నిర్వహించే జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటలను 17న నిర్వహించనున్నట్లు ఈవో శ్రవణం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జాతర ప్రాంగణంలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకోవడం, తలనీలాలు ప్రోగు చేసుకోవడం, బొమ్మలు, ఫ్యాన్సీ సామాన్లు అమ్ముకోవడం, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకోవడం, హెూటల్, కూల్ డ్రింక్స్, పూల దండలు, ఫోటోలు తీసుకోవడం, లడ్డు పులిహెూర ప్రసాదాలు, వివిధ దుకాల ఏర్పాటుకు నెల రోజుల పాటు అమ్ముకునేందుకు సంబంధించిన వేళం పాటలు గుట్టపైన కళ్యాణమండపంలో దేవాదాయ ధర్మదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. ఆసక్తి గల వ్యాపారులు కమీషనర్ దేవాదాయశాఖ హైద్రాబాద్ తుది ఉత్తర్వులకు లోబడి షెడ్యూలులో పేర్కొన్న దరావత్తు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.

శ్రీరామకృష్ణ ట్రస్టు సేవలు అభినందనీయం



నవతెలంగాణ-మంగపేట

శ్రీరామకష్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక సేవలు అభినందనీయమని మండలంలోని కమలాపురం సాయిబాబా ఆలయ కమిటీ అన్నారు. శనివారం సాయిబాబా ఆలయ 13వ, వార్శికోత్సవం సందర్భంగా హాజరైన ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ బాడిశ నాగరమేష్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆలయంలో ట్రస్ట్ తరుపున ప్రత్యేక పూజలు చేసి సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇందారపు రమేష్, బాడిశ నవీన్, ఆదినారాయణ, గుమ్మల వీరస్వామి, మునిగెల మహేష్, చౌలం వేణు, కనుకుంట్ల నాగరాజు, కొమరం నితిన్‌లు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ సరుకులు అందజేత



నవతెలంగాణ-మంగపేట

రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకోని ప్రభుత్వం పేద ముస్లీములకు అందించిన రంజాన్ సరుకుల గిఫ్ట్ ప్యాక్‌ను శనివారం అందజేసినట్లు తహసీల్దార్ వై.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ జె.మల్లేశ్వరరావులు తెలిపారు. మండల కేంద్రంలోని జామే మసీద్ ప్రాంగణంలో మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రభుత్వం అందించిన 180 గిఫ్టు ప్యాక్‌లను పేదముస్లీం, మైనారిటీ కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ కుమారస్వామి, బీఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు అఫ్జల్, మసీదు కమిటీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, మహబూబ్ ఖాన్, సయ్యద్ ఇంతియాజ్ (బుట్టో), ఎండి.రహీం, దావూద్ లు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు భవన పరిశీలన

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రములో డిజిటల్ లైబ్రరీ కోసం గ్రామపంచాయతీ కార్యాలయ భవనం పరిశీలించినట్లు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తెలిపారు. శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య స్థానిక నాయకులతో కలిసి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోనే మొట్టమొదటి సారిగా మంగపేట మండల కేంద్రంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం కోసం జిల్లా కలెక్టర్ కష్ణ ఆదిత్య అవకాశం కల్పించాలరని చైర్మన్ గోవింద నాయక్ తెలిపారు. లైబ్రరీ ఏర్పాటుతో మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు సౌకర్యంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సిద్ధంశెట్టి వైకుంఠం, పోలిన హరిబాబు, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో 50వేల రూపాయలు ఆస్తి నష్టం

నవతెలంగాణ-వాజేడు

షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో విలువైన వస్తువులు కాలిపోయిన ఘటన వాజేడు మండలం మొరుమూరు పంచాయతి మొరుమూరు కాలనీ గ్రామంలో ఉయిక రంగారావు అనే సాధారణ రైతు ఇంట్లో మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు మంటలను అదుపు చేశారు. ఇంట్లో వున్న వస్తవులు ఫ్రిజ్, కుక్కర్, బియ్యం, బట్టలు పూర్తిగా దగ్ధం అయ్యాయి.షార్ట్ సర్క్యూట్ వల్ల బాధిత కుటుంబానికి సుమారు 50వేల రూపాయల మేర నష్ట వాటిల్లిందని అంచన వేస్తున్నారు.ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబం కోరుతుంది.



ధ్వని కాలుష్యం నుండి కాపాడాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-శాయంపేట

తమ ఇంటి పక్కన పవర్ లూమ్స్ ఏర్పాటు చేయడంతో ధ్వని కాలుష్యం నుండి భరించలేకపోతున్నామని, ప్రజల సమూహం నుండి వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులందరూ కలిసి శనివారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. చివరికి ఎంపిడిఓ ఆ మంచ కృష్ణమూర్తి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. బాధితుడు పురాణం రమేష్ కథనం ప్రకారం... శాయంపేట గ్రామానికి చెందిన పురాణం రమేష్ ఇంటి పక్కన వ్యక్తి ఇటీవల అతని జీవనోపాధి కోసం పవర్లూమ్స్ ఏర్పాటు చేసుకున్నాడు. పవర్ లూమ్స్ నడుస్తున్నప్పుడు వచ్చే ధ్వనితో భరించలేకపోతున్నామని పలుమార్లు సర్పంచ్ కందగట్ల రవి, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, ఎంపీఓ రంజిత్ కుమార్, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపినప్పటికీ తమకు న్యాయం జరగలేదని రమేష్ కుటుంబ సభ్యులతో సహా ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. చివరికి ఎంపీడీవో కష్ణమూర్తి కాలుష్య నియంత్ర మండలిశాఖ నుండి నివేదికను తెప్పించుకొని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రమేష్ కుటుంబ సభ్యులతో సహా ఆందోళన విరమింప చేసుకొని వెళ్ళిపోయారు.



ఇరిగేషన్, మైనింగ్ అధికారులను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-ఆత్మకూర్

జాతీయ రహదారిని అనుకోని ఉన్న కటాక్షపూర్ పెద్ద చెరువులో నుంచి అక్రమంగా మట్టిని,మొరాన్ని తరలిస్తున్న కాంట్రాక్టర్ తో కుమ్మక్కైనా ఇరిగేషన్,మైనింగ్ ఇంజనీరింగ్ అధికారులను సస్పెండ్ చేయాలనీ జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ డిమాండ్ చేసారు.శనివారం నవతెలంగాణ లో వచ్చిన జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపమని వార్త కాదననానికి స్పందించిన ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ బీజేపీ నాయకులు కటాక్షపురం చెరువును పరిశీలించారు.స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం జిల్లా ఎంపీటీసీ ఫోరం కమలాపురం రమేష్ మాట్లాడుతు వేలాది క్యూబిక్ మీటర్ల మొరాన్ని తిప్పర్ల ద్వారా కాంట్రాక్టర్ లు తరలిస్తున్న కూడా ఇరిగేషన్ ఏఈ,డిఈలు, మైనింగ్ అధికారులు మామూళ్లకు కాకతిపడి కాంట్రాక్టర్ తో కుమ్మక్కైయ్యారు.రోడ్డు సమీపంలోనే ముప్పై నుండి నలభై ఫీట్ల లోతు మొరం తీయడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయని అన్నారు. నిత్యం ఈ జాతీయ రహదారి పై మేడారం, రామప్ప,లక్నవరం, వాజేడు కు వెళ్లే ప్రయాణికులు ఇక్కడ ఆగి చెరువులో స్థానాలు చేసి విడిది చేస్తానన్నారు.బారి గుంతల్లో అదుపు తప్పి పడే ప్రమాదం నెలకొని ఉందని అన్నారు. వెంటనే జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఈ గుంతలను పూడ్చి వేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. అంతటితో ఆగకుండా అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ హెచ్చరించారు. కేవలం నాలుగువేల క్యూబిక్ మీటర్ల పరిమిషన్ తీసుకొని 45 నుంచి 50 వేళా క్యూబిక్ మీటర్ల మట్టిని మొరాన్ని తరలించారని అయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న దోపిడీకి నిదర్శనమే కటాక్షపూర్ పెద్ద చేరువని అన్నారు.

రోడ్డు వెడేల్పు పనుల్లో కూడా నాణ్యత లోపంతో నిర్మాణం చేస్తుంటే నేషనల్ హైవే అధికారులు కూడా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలతో నిర్మాణం జరుగుతున్న రోడ్డు వెడేల్పు పన్నుల్లో నాణ్యత లోపం జరుగుతున్న కూడా ఎందుకు పట్టించుకోవడం లేదు దాని వెనుకున్న ఆంతర్యం ఏమిటని అన్నారు.ఆయనతో పాటు పిఏసిఎస్ ఛైర్మన్ ఏరుకొండ రవీందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు,జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ బయ్యా తిరుపతి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి,పెద్దాపురం గ్రామా కమిటీ అధ్యక్షులు మనోజ్ వర్ధన్,హౌస్ బూజుర్గ్ మాజీ సర్పంచ్ హిమం,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బషీర్ రాజు,జిల్లా నాయకులు కరీం హరినాధ్ కాంగ్రెస్ నాయకులు అలువాల రవి,కుక్కల రఘుపతి,కాడబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్

ములుగు రోడ్డు నుండి ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం వరకు రోడ్డు వెడేల్పు పనుల్లో నాసిరకం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బీజేపీ నేతలు కటాక్షపూర్ పెద్ద చెరువును పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పనుల్లో మట్టిని తీసి మొరాన్ని పోయవలసి ఉండగా ప్రభుత్వా నిబంధనలుతుంగలోతొక్కి ఇష్ట రాజ్యాంగ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ తోపాటు సహకరిస్తున్న ఇంజనీరింగ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. పరిశీలించిన దానిలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు వెల్దె సదానందం,బీజేపీ నాయకులు జట్టే మధు,శివశంకర్,పిసాల సాంబయ్య,బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,రామకష్ణ,బయ్యా మలగం తదితరులు పాల్గొన్నారు.

స్థూపావిష్కరణను జయప్రదం చేయండి

ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంస రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ



యంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అమరత్వం పొందిన అమర జీవి కామ్రేడ్ మహ్మద్ గౌస్ ద్వితీయ వర్ధంతి స్థూపం ఆవిష్కరణ ఏప్రిల్ 19న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఈ సభ విజయవంతం చేయాలని ప్రజలకు ప్రజా తంత్ర వాదులకు సామాజిక శక్తుల కు యంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంస రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం హన్మకొండ అదాలత్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద అమరజీవి కామ్రేడ్ మహ్మద్‌గౌస్ స్థూపం ఆవిష్కరణ, ద్వితీయ వర్ధంతి సభ సందర్భంగా ముద్రించిన గోడ పత్రికల ఆవిష్కరణ జరిగింది .అనంతరం ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ గౌస్ మతోన్మాద,కుల ప్రాంతీయ ఉన్మాదం లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు, సామాజిక శక్తులు ఐక్యం కావాలని ప్రపంచీకరణ, కార్పోరేటీకరణ, నూతన ఆర్థిక విధానాలు వ్యతిరేకంగా పని చేసే శక్తులు పార్టీలు బహుజన వామపక్ష ఫ్రంట్ గా రూపోంది ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారాలని అనేక ప్రయత్నాలు చేశారన్నారు. ఫలితాలు వస్తున్న సమయంలో నె కామ్రేడ్ మహ్మద్ గౌస్ అమరత్వం పొందారు అని వారి లక్ష్యం ఆశయం ను ముందుకు తీసుకు వెలుతున్న క్రమం లో యంసిపిఐ(యు) ముందుకు సాగుతోందన్నారు.

ద్వితీయ వర్ధంతి స్థూపం ఆవిష్కరణ సభకు యంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, ఆర్ యంపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంగత్ రాం పాస్ల, యంసిపిఐ(యు) పోలిట్బ్యూరో సభ్యులు కిరణ్ జీత్ సింగ్ షేఖున్,రాజా దాస్, కాటు నాగభూషణం లు హాజరవుతున్నారు అని అన్నారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి గడ్డం నాగార్జున, పార్టీ సభ్యులు చంద్రయాకమ్మ గాయ రామ్మోహన్ అశ్విని కళ్యాణి పార్వతి భాను లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్, చలివేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో శనివారం జీపి నిధులు, ఎంపీ టీసీ నిధులతో చౌటపల్లి రోడ్డు సర్కిల్ వద్ద మరియు గౌడ సం ఘం వద్ద రెండు ప్రధాన కూడలల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి చలివేంద్రం,సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోల మల్లయ్య,రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షుడు నరసింగం, మాజీ ఏఎంసీ డైరెక్టర్ యుగంధర్‌రావు, ఉపసర్పంచ్ పెల్లి రమేష్, బీ ఆర్ ఎస్ మం డల యూత్ అధ్యక్షులు గూడ నరేందర్,నాయకులు సతీష్ రా వు, లింగమూర్తి, నాగరాజు, కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ చెన్నారెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-రేగొండ



కామ్రేడ్ చెన్నారెడ్డి 23వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సీనియర్ నాయకులు సమ్మిరెడ్డి హాజరై మాట్లాడుతూకామ్రేడ్ ఎడనూతుల చెన్నారెడ్డి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమలక్ష్యం కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం అలు పెరుగని పోరాటాలు చేశారని అన్నారు. చెన్నారెడ్డి కమ్యూనిస్టు పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి కామ్రేడ్ చెన్నారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు రాజేందర్ సిపిఐ రేగొండ మండల కార్యదర్శి పెంటరవి చెన్నారెడ్డి, మామిడాల ఉమా కొడారి భవాని తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఆధారంగా పంట సాగు చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



రైతులు తమ వ్యవసాయ భూములలోని మట్టిని సేకరించి భూసార పరీక్షలు నిర్వహించుకున్నాక వాటి ఫలితాల ఆధారంగా పంట సాగు చేసుకుని అధిక దిగుబడులు పొందాలని మారి సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ అన్నారు. మండలంలోని జోగంపల్లి గ్రామంలో శనివారం రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులే భూమికి జీవనాధారం అని అన్నారు. వేసవికాలంలో భూసార పరీక్షలు నిర్వహించు కుంటకు అనుకూలమైన వాతావరణం ఉంటుందని, ప్రజ్వల్ ఫార్మర్స్ సొసైటీ ద్వారా మొబైల్ భూసార కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించుకొని, అదే రోజు ఫలితాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భూమిలో పశువుల పెంట, బర్రెల, గొర్రెల మందలు పెట్టుకోవాలని, వర్మి కంపోస్ట్, పచ్చి రొట్టె ఎరువులు, నవధాన్యాలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మనోహర్రావు, హిమబిందు, నవయుగ సొసైటీ డైరెక్టర్ లక్కం మల్లయ్య, రైతులు నరసయ్య, సురేష్, విజయ్, రఘు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

'గోపు' ఎన్నికపై హర్షం

నవతెలంగాణ-నర్సంపేట



రెడ్డి ఐక్య కార్యచరణ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా గోపు జైపాల్ రెడ్డి ఎన్నిక కావడం పట్ల నర్సంపేట రెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు హర్షం వెలుబుచ్చారు. శనివారం రెడ్డి సంఘం కార్యాల యంలో సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి నేతృత్వంలో గోపు జైపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి జేఏసీ రాష్ట్ర నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో రెడ్డి కుల బంధువుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్యారంగం, వాణిజ్య వ్యాపార రంగాలు, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించడానికి జేఏసీ ప్రధాన లక్ష్యాలుగా తీసుకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం బాధ్యులు ఎర్ర యాకూబ్ రెడ్డి, కంది గోపాల్ రెడ్డి, తొగరు మల్లారెడ్డి, కటుకూరి జయపాల్ రెడ్డి, బొమ్మనపల్లి కేశవరెడ్డి, బత్తుల శ్రీనివాసరెడ్డి, బూర మోహన్ రెడ్డి, మోతె సంపత్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, మోతె తిరుపతి రెడ్డి, కందుకూరి వెంకట్ రెడ్డి, మోతె సత్యనారాయణ రెడ్డి, బొద్దుల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

వడ దెబ్బతో ఉపాధి కూలీ మృతి

నవతెలంగాణ-నెక్కొండ



నాగారం గ్రామంలో ఉపాధి హామీ కూలీ కోరుగు భద్రమ్మ కు వడ దెబ్బ తాకడంతో మరణించారు. రోజువారి లాగే ఇంటి పనులు ముగించుకుని శుక్రవారం జాతీయ గ్రామీణఉపాధి హామీ పనికి వెళ్ళింది, 212652621 017010 126 నంబర్ గల కార్డులో శ్రీ చైతన్య గ్రూప్ లో పని చేస్తున్న క్రమంలో ఎండ తీవ్రంగా ఉండటంతో వడ దెబ్బ తాకింది, వెంటనే ఇంటికి వెళ్ళి గ్రామ అర్ఎంపి వైద్యునితో ట్రీట్మెంట్ తీసుకుని, తెల్లవారుజామున చుట్టు ప్రక్కల వారు లేచి చూసిన క్రమంలో చనిపోయి ఉన్నది. గత రెండు సంవత్సరాల క్రితం భర్త కోరుగు సత్తయ్య మరనించడంతో మాటలు రాని కుమారుడు శ్రీనుతో జీవనం కొనసాగిస్తున్న క్రమంలో ఇలా జరగటం బాధాకరం అని గ్రామస్థులు, చుట్టు ప్రక్కల వారు అంటున్నారు. వడదెబ్బ తాకడంతో తట్టుకోలేక మరణించిందని తోటి ఉపాధి కూలీలు, చుట్టు ప్రక్కల వారు, గ్రామస్థులు చెబుతున్నారు. ఆమె మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి, అటు తండ్రి, ఇటు తల్లి మరనంతో మాటలు రాని కుమారునికి ఎమ్ చేయాలో, అసలు ఎమ్ జరుగుతున్నదో అర్థం కాక ఏడుస్తున్న తీరు అందరినీ కంట తడి పెట్టిస్తున్నది, ప్రభుత్వం, ఉపాధి హామీ అధికారులు కుటుంబాన్నీ ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిరుద్యోగ మార్చ్‌కు భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తలపెట్టిన నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి శనివారం బిజెపి నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బిజెపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కాశిబుగ్గ ఓ సిటీ నుండి నిరుద్యోగ మార్చ్ కు బయలుదేరిన వాహనాలను బిజెపి నాయకుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ లు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్ గౌడ్, వన్నాల వెంకటరమణ, చింత సాంబమూర్తి, అల్లం నాగరాజు, పిట్టల కిరణ్, కందిమల్ల మహేష్, మార్టిన్ లూథర్, మంద శ్రీనివాస్, అమరిష్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : హనుమకొండలో జరిగే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పాల్గొంటుండడంతో మండల పరిధిలోని బిజెపి శ్రేణులు శనివారం భారీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీని ఓబీసీ మోర్చా కార్యదర్శి ఉప్పురాజు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకష్ణ, చంద్రమౌళి, నవీన్, రాజశేఖర్, రాకేష్ రెడ్డి, నాగరాజు, చంటి, రంజిత్, పవన్ పాల్గొన్నారు.

దామెర : వరంగల్ నిరుద్యోగ మిలీనియం మార్చ్‌కి అంబేద్కర్ సెంటర్ నుండి కేయూ క్రాస్ రోడ్ వరకు స్థానిక బీజేపీ శ్రేణులు మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి ,కొండి జితేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజ్ కుమార్ ,రతన్ తదితరులు పాదయాత్రతో బయలుదేరారు.

మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నిక

నర్సంపేట : మున్నూరు కాపు సంఘం లక్నెపెల్లి గ్రామ కమిటీని ఎన్నికైయినట్లు సంఘం మండల కోఆర్డినేటర్ కడారి కుమారస్వామి తెలిపారు. అధ్యక్షులుగా పరాచికపు శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులుగా పరాచికపు సంతోష్, ప్రధాన కార్యదర్శిగా సాయి కిరణ్, పరాచికపు రామకృష్ణ, పరాచికపు సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పరాచికపు సంతోష్; సెక్రటరీగా లక్కాకుల రాజేందర్, కోశాధికారిగా పరాచికపు కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా ఆత్మకూరు నర్సయ్య, కనకం ప్రశాంత్, పరాచికపు రమేష్, లక్కాకుల సారయ్య ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు దామరశెట్టి ఉత్తరయ్య, నాగెశెట్టి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.